www.aksharamtelugudaily.com

సుఫల

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

అనుబంధ సంచిక

సోమవారం, 27 నవంబర్ 2023 పేజీలు : 10

# కాంగ్రెస్ వాళ్లకు ఎందుకు ఓటేయాలి?

◆ నన్ను అరుసుకుంటారా ఆగం చేస్తారా.. ◆ మంత్రి కేటీఆర్



**రాజన్న సిరిసిల్ల జిల్లా/ వీర్నపల్లి మండలం/ (అక్షరం న్యూస్):** మండల కేంద్రంలో రోడ్ షో లో పాల్గొన్న మంత్రి కేటీఆర్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2009లో గెలిస్తే తెలంగాణ తెస్తామని మీకు హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ తెచ్చిందా కేటీఆర్ ఆమరణ దీక్ష చేస్తే తెలంగాణ వచ్చింది అందులో అందరి కష్టం ఉంది సిరిసిల్లాను అభివృద్ధి చేస్తాను అని హామీ ఇచ్చిన అప్పుడు ఎలా ఉంది ఇప్పుడు ఎలా ఉంది వీర్నపల్లి స్కూల్ అప్పుడు ఎలా ఉంది ఇప్పుడు ఎలా ఉందో చూసి వెళ్ళండి అంతర్జాతీయ స్కూల్ లాగా తీర్చిదిద్దినం చూడని వాళ్లు చూసి వెళ్లాలి మండలాల్లో ఇలాంటి స్కూలు అన్ని గ్రామాల్లో కట్టిస్తాను తండాలను గ్రామపంచాయతీ చేయాలని కోరితే మన రాష్ట్రం వచ్చాక 3146 గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేసుకున్నాం అన్ని అభివృద్ధి పనులు చేసిన మన ముఖ్యమంత్రి నీ మళ్లీ ఒకసారి గెలిపించుకున్నాం. బిజెపి విషయంలో దేశంలో ఎక్కడ ఇవ్వడం లేదు మన రాష్ట్రంలో నాలుగున్నర లక్షల బీడీల పెన్షన్లు ఇస్తున్నాం పెన్షన్ రాని వాళ్లకు నెలరోజుల్లో ఇస్తాం కాంగ్రెస్ వాళ్లకు మనం చేసే అభివృద్ధి వాళ్లకు కనబడడం లేదు డిసెంబర్ 3 తర్వాత కోడలకు సౌభాగ్య లక్ష్మి అని పేరుతో మిగతా2 లో..

ఎన్నికల వేళ..

# వాట్సాప్ గోల





● సామాజిక మాధ్యమాల్లో పార్టీల ప్రచార లొల్లి

● తలనొప్పిగా మారిన పోస్టులు

● విసుగు చెందుతున్న సామాన్య ప్రజలు

**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/(అక్షరం న్యూస్):** శాసనసభ ఎన్నికల ప్రచారం జోరందుకుంది. ప్రధానపార్టీల అభ్యర్థులు ఊరూరా ప్రచార రథాలతో ర్యాలీలు, సమావేశాలు నిర్వహిస్తున్నప్పటికీ ప్రచార గడువు తక్కువగా ఉండడంతో ఓటర్లందరినీ కలిసి ఓట్లు అడగడం అసాధ్యం. గ్రామాల్లో వాట్సాప్ గ్రూపులను తయారు చేసుకొని సోషల్ మీడియా ద్వారా ప్రచార చిత్రాలు, లఘు వీడియోలు తీసి ఎప్పటికప్పుడు విస్తృత ప్రచారం చేస్తూ ఓటర్లకు చేరువయ్యే ప్రయత్నాలు చేస్తున్నారు. బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్, బీఎస్పీలు రాష్ట్ర, జిల్లా స్థాయిలో ప్రత్యేకంగా సోషల్ మీడియా సైన్యం పని చేస్తుండగా ఆయా పార్టీల అభ్యర్థులు వ్యక్తిగతంగా సోషల్ బీడియా బృందాలను రంగంలోకి దించారు. సొంత పార్టీ హామీలు, ప్రత్యర్థుల మిగతా2 లో..

2లో..

కాంగ్రెస్ వస్తే

# కరెంట్ పోయినట్లే..

● మంత్రి హరీష్ రావు ● మహిళలకు నీళ్ల కష్టాలు తప్పవు ● బీఆర్ ఎస్‌ను ఆశీర్వదించాలి

● మణికొండ ప్రజా ఆశీర్వాద సభలో మంత్రి హరీష్‌రావు




**రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి చెందిందని మంత్రి హరీష్‌రావు అన్నారు.** రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి ప్రకాష్‌గౌడ్‌కు మద్దతుగా మణికొండలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో మంత్రి హరీశ్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ..కేసీఆర్ సారథ్యంలోని బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మణికొండ మారిందా? లేదా? అని అన్నారు. గతంలో మంచినీళ్లకు ఇబ్బంది పడేవాళ్లమని, అపార్టుమెంటులో ఉండేవాళ్లు నీళ్ల ట్యాంకర్లకు డబ్బులిచ్చి తెచ్చుకునేవాళ్లన్నారు. కానీ రాష్ట్రం వచ్చాక నల్లా బిల్లు మాఫీ చేసి ఉచితంగా నీళ్లిచ్చిన ఘనత కేసీఆర్‌దేనన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్ ఉన్న మహారాష్ట్రలో 4 రోజులకు ఒకసారి నల్లా వస్తుందని తెలిపారు. కాంగ్రెస్ ఉన్నప్పుడు ప్రజా ప్రతినిధుల ముందు ఖాళీ నీళ్ల బిందెలు పట్టుకొని వచ్చి నిలదీసేవారని, జల మండలి దగ్గర ధర్నాలు చేసేవారన్నారు. కానీ కేసీఆర్ వచ్చిన తర్వాత అసెంబ్లీలో విపక్ష నేతలు కూడా ఏ ఒక్క రోజు నీళ్ల సమస్య గురించి మాట్లాడలేదన్నారు. మారుమూల తండాలు, గూడేలలో గతంలో కిలోమీటర్ల నుంచి నీళ్లు తెచ్చుకునేవారని, ఆ బాధను తప్పించిన నాయకుడు కేసీఆర్ అని వ్యాఖ్యానించారు. మహిళలు ఆలోచించాలని, మంచినీళ్ల కష్టం తీర్చిన నాయకుడు కేసీఆర్ అని గుర్తు పెట్టుకోవాలన్నారు. నీళ్ల కోసం వెయిట్ చేసి పనికి ఆలస్యంగా వెళ్లిన రోజులు పోయాయన్నారు. హైదరాబాదులో కరెంట్ కష్టాలు ఉండేవని, ఏ దుకాణంలో చూసినా జనరేటర్లు ఉండేవని తెలిపారు. పరిశ్రమలకు పవర్ హాలిడేలు ఉండేవన్నారు. కానీ కేసీఆర్ అందరికి 24 గంటల కరెంట్ ఇచ్చినట్లు తెలిపారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న కర్ణాటక బెంగళూరులో కరెంట్ కోతలు పెరిగాయన్నారు. కర్ణాటక మోడల్ అని కాంగ్రెసోళ్లు ఊదరగొడుతున్నారన్నారు.

4లో..

● రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / అక్షరం న్యూస్

# తెలంగాణకు మంచి చేసింది సీఎం కేసీఆర్..

■ మానవీయ కోణంలో ఆలోచన చేసే మనసున్న మారాజు సీఎం కేసీఆర్.

■ కాంగ్రెస్‌ను నమ్మితే అరిగోస తప్పదు.

■ నా ఆడబిడ్డల ఆరోగ్య రక్షణ కోసం మెడికల్ కళాశాలను ప్రారంభింపజేశా.

■ ఆరు నెలలకు ఒకసారైనా మహిళలు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి.

■ ఎన్నికల్లో ఆదరించండి గుర్తుకు ఓటు వేసి గెలిపించండి

■ రామగుండం ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్.



# తెలంగాణకు మంచిచేసింది సీఎం కేసీఆర్..





**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/అక్షరం న్యూస్:** తెలంగాణ కు మంచి చేసింది సిఎం కేసీఆర్. మానవీయ కోణంలో ఆలోచన చేసే మనసున్న మారాజు సీఎం కేసీఆర్ అని రామగుండం శాసన సభ్యులు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు.అదివారం 28 వ డివిజన్ హనుమాన్ నగర్లో ప్రజా అంకిత యాత్రలో భాగంగా నిర్వహించిన ఎన్నికల ప్రచారం లో రామగుండం ఎమ్మెల్యే బీ.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ తో పాటు నాయకులు కౌశిక హరి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ను నమ్మితే అరిగోస పడుతామని అన్నారు.ఎన్నికల సమయంలోమాత్రమే వచ్చి దొంగ మాటాలు చెప్పి ప్రజలను మ్మెసం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రయత్నాలు చేస్తున్నారని వారి మాటాలు నమ్మవద్దన్నారు. ఈ ప్రాంత ప్రజల ప్రాణాలకు రక్షణగా నిలువాలని మీ రుణం తీర్చుకోవడానికి మెడికల్ కళాశాల ఏర్పాటు చేయించాలని అన్నారు.జిల్లా కేంద్రాల్లో మెడికల్ కళాశాలలు ప్రభుత్వం మాంజూరు చేసినసందర్భంలో సిఎం కేసీఆర్ ని ఓప్పించి మెప్పించి మెడికల్ కళాశాల ను 500 కోట్ల తో ప్రారంభించి కార్పోరేట్ వైద్యం పేద కుటుంభాలకు అందుబాటులోకి తెచ్చామన్నారు.నా ఆడబిడ్డలంతా ఆరోగ్యాల పట్ల శ్రద్ద వహించాలన్నారు. 6నెలలకోసారి మహిళలు వైద్య పరిక్షలు చేయుంచు కోవాలనీ మెడికల్ కళాశాలను సద్వినియోగం చేసుకో వాలన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య మహిళ పేరిట పథకం తీసుకువచ్చిందన్నారు. రామగుండంలో జరిగిన అభివృద్ధి చూసి బీ.ఆర్.ఎస్ పార్టీ కి వస్తున్న అదరణ చూసి ఓర్వలేని కాంగ్రెస్ పార్టీ దుర్మార్గమైన ప్రచారాలు చేస్తుందన్నారు.తెలంగాణ భవితకు భరోసా గా సబ్బండ వర్గాలు లబ్ధి చేకూరేలా బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో రాష్ట్ర ముఖ్యమంత్రికెసిఆర్ రూపోందిచారని ప్రజా ఆమోదయోగ్యమైన మేనిఫెస్టో లో ప్రకటించిన దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజాహిత మ్యానిఫెస్టో రూపొందించారని,రైతు బంధు ఎకరాకు ఏడాదికి రూ.16,000,తెల్ల కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి కెసిఆర్ బీమా ప్రతి ఇంటికి ధీమా పథకం,ఒక కుటుంబానికి 4000 రూపాయలు భీమా చెల్లించి ఐదు లక్షల రూపాయల బీమా సౌకర్యం కల్పన,తెలంగాణ అన్నపూర్ణ పథకం ద్వారా ప్రతి రేషన్ కార్డు దారునికి సన్న బియ్యం పంపిణీ, ఆసరా పింఛన్లు రూ.5 వేలకు పెంపు,వికలాంగుల పింఛన్ 6 వేలకు పెంపు,సౌభాగ్య లక్ష్మీ పథకం అర్హులైన ప్రతి మహిళకు నెలకు రూ.3 వేలు అర్హులైన లబ్ధిదారులకు రూ.400 రూపాయలకే సిలిండర్ ఆరోగ్యశ్రీ పరిమితి 15 లక్షలకు పెంపు చేయడం జరిగిందన్నారు.ప్రజలందరు మళ్లీ తమకు మద్దతూగా నిలువాలనీ కారు గుర్తు కు ఓటు వేసి గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమం లో కార్పోరేటర్ ఇంజపురి పులిందర్,నాయకులు మైస రాజేష్,మండ రమేష్ గౌడ్,బొల్లేన శ్రీధర్,నిట్టూరి రాజు,బుషేంద్రం మునవర్,గఫార్,సతీష్,ప్రసాద్,రవి,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.





# కాంగ్రెస్ వస్తే కరెంట్ పోయినట్లే..

(మొదటి పేజీ తరువాయి)

అంటే తెలంగాణలో కరెంట్ కోతలు పెడతారా? మంచి నీళ్లు కట్ చేస్తారా? బెంగళూరులో రోడ్లు బాలేక ట్రాఫిక్ విపరీతంగా ఉంటుందన్నారు. హైదరాబాదులో ట్రాఫిక్ సమస్య తీరిందని తెలిపారు. అనేక ఫ్లై ఓవర్లు కట్టుకున్నామన్నారు. గ్రామాల్లో కరువు లేదని, హైదరాబాదులో కర్ఫ్యూ లేదని, సీసీ కెమెరాలు పెట్టి మంచి పోలీసింగ్ తో శాంతిభద్రతలు కాపాడుకుంటున్నామన్నారు. కాంగ్రెస్ వస్తే కరువు, కర్ఫ్యూ రెండూ వస్తాయని, మూడు సార్లు గెలిచిన ప్రకాశ్ గౌడ్ సాదాసీదాగా ఉంటాడని, అస్సలు గర్వం ఉండదని, ప్రజలకు ఏం కావాలన్నా చేసి పెట్టే వ్యక్తి అని తెలిపారు. మొత్తం హైదరాబాద్ పరిధిలో కాంగ్రెస్ ఒక్క సీటు కూడా గెలువలేదన్నారు. 2018లో కూడా కాంగ్రెస్ గెలుస్తదని కాంగ్రెసోళ్లు డప్పు కొట్టారన్నారు. గెలవకపోతే గడ్డం గీకనని ఉత్తం కుమార్ రెడ్డి, రాజకీయ సన్యాసం తీసుకుంటానని రేవంత్ అన్నరన్నారు. ఓడిపోయాక మాట మీద నిలబడకుండా పారిపోయాడన్నారు. కన్న కొడుకు చూడకపోయినా నా పెద్ద కొడుకు కేసీఆర్ ఉన్నాడనే భరోసా ఇచ్చాడన్నారు. కేసీఆర్ మహిళా పక్షపాతి, నీళ్ల కష్టం తీర్చారని తెలిపారు. పెళ్లికి కల్యాణ లక్ష్మి ఇచ్చారని తెలిపారు. న్యూట్రిషన్ కిట్, కేసీఆర్ కిట్, ఆరోగ్య లక్ష్మి, గృహ లక్ష్మి ఇచ్చినట్లు తెలిపారు. ఈ సారి గెలవగానే మూడు కొత్త వరాలు వస్తున్నాయన్నారు. సౌభాగ్య లక్ష్మి కింద రూ. 3 వేలు, గ్యాస్ సిలిండర్ రూ. 400 రూపాయలు, సన్న బియ్యం వంటి పథకాలు రాబోతున్నాయన్నారు. ఈ పథకాలు కావాలంటే 30 వ తారీకు నాడు కారుకు గుద్దాలన్నారు. కాంగ్రెస్ లో అందరూ సీఎం క్యాండిడేట్లే. ఓడిపోయేటోడు, పోటీ చేయనోడు కూడా నేను సీఎం అంటాడన్నారు. రాహుల్ గాంధీకి దమ్ముంటే బెంగళూరులో నిరుద్యోగులతో మీటింగ్ పెట్టగలడా? ఆ ధైర్యం ఉందా? వంద రోజుల్లో రెండున్నర లక్షల ఉద్యోగాలు అని మోసం చేసి ఇక్కడ ఏం చేద్దామని వచ్చావన్నారు. నిరుద్యోగ భృతి అన్నావు. ఒక్కరికైనా ఇచ్చినవా? ఇస్తే పేరు, ఫోన్ నెంబర్ చెప్పు నేను మాట్లాడతా? అన్నారు. కాంగ్రెస్ ని నమ్మి మోసపోవద్దు. రిస్క్ వద్దు కారుకు గుద్దొద్దన్నారు. కాంగ్రెస్ వస్తే స్కాములు చేయడానికి రెడీగా ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ హయాంలో ఇసుక నుంచి ఆదాయం రూ. 5 కోట్లు మాత్రమే వచ్చాయన్నారు. కానీ కేసీఆర్ వచ్చిన తర్వాత ఆదాయం రూ. 5 వేల కోట్లకు చేరిందన్నారు. ఆ డబ్బంతా అప్పుడు కాంగ్రెస్ నాయకుల జేబుల్లో పోయిందన్నారు. కేసీఆర్ హయాంలో ఆ డబ్బు కల్యాణ లక్ష్మి రూపంలో సమాజానికి చేరిందన్నారు. ఢిల్లీ కాలుష్యం తెలంగాణకు చేరిందన్నారు. ఒక్క మూడు రోజులు భరిస్తే ఆ శబ్ద కాలుష్యం మళ్లీ ఢిల్లీకి పోతదని వ్యాఖ్యానించారు.. ఆ తర్వాత ఉండేది కేసీఆరేఅని తెలిపారు. నగరంలో బస్తీ దవాఖానాలు అద్భుతంగా పని చేస్తున్నాయని, బస్తీల్లో సుస్తీని బాగు చేసింది కేసీఆర్ అని వివరించారు. ప్రకాశ్ గౌడ్‌ను గెలిపిస్తే మూడు నెలల్లో మణికొండకు 100 పడకల ఆస్పత్రి మంజూరు చేస్తానన్నారు. ప్రతీ జిల్లాకు ఒక మెడికల్ కాలేజ్, హైదరాబాద్ చుట్టూ నాలుగు పెద్ద ఆసుపత్రులు కడుతున్నామన్నారు. పదేళ్ల కాంగ్రెస్ మైనార్టీల కోసం రూ. 3 వేల కోట్లు ఖర్చు చేస్తే కేసీఆర్ ప్రభుత్వం రూ. 12 వేల కోట్లు ఖర్చు చేసిందన్నారు. కాంగ్రెస్ బీజేపీతో కొట్లాడలేదని, యూపీలో కాంగ్రెస్ 2 సీట్లు మాత్రమే గెలిచిందన్నారు. పూర్తిగా విఫలమై సొంత రాష్ట్రాన్ని బీజేపీకి అప్పగించిందన్నారు. కానీ కేసీఆర్ ఉన్నంతవరకు తెలంగాణ సెక్యులర్ గా ఉంటుందన్నారు. బీజేపీతో కొట్లాడే సామర్థ్యం బీఆర్ఎస్ కే ఉందన్నారు. కాంగ్రెస్ వస్తే రియల్ ఎస్టేట్ కుప్పకూలుతుందన్నారు. బెంగళూరులో గజానికి 80 రూపాయిలు లంచం ఇస్తేనే పర్మిషన్ వస్తుందన్నారు. ఆ పరిస్థితి హైదరాబాదుకు తెచ్చుకుందామా అని ప్రశ్నించారు. గతంలో ఆంధ్రాలో ఎకరం అమ్మితే తెలంగాణలో పదెకరాలు వచ్చేవని, ఇప్పుడు హైదరాబాదులో ఒక ఎకరం అమ్మితే ఆంధ్రాలో వందెకరాలు వస్తాయంటూ చంద్రబాబు కేసీఆర్ పాలనను మెచ్చుకున్నారన్నారు. ఆటోలకు ఫిట్నెస్ ఛార్జీలు రద్దు చేస్తామని కేసీఆర్ హామీ ఇచ్చారన్నారు. మంచి చేసిన మన బిడ్డ మన కేసీఆర్ ని గెలిపించుకోవాలన్నారు. ప్రతిపక్షాలకు ఢిల్లీలో అధిష్టానం ఉందన్నారు. టిక్కెట్లు, నోట్లు అక్కడి నుంచి వస్తాయన్నారు. ప్రచారానికి నేతలు కూడా అక్కడి నుంచే వస్తారని, కానీ కేసీఆర్ లోకల్ అని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మున్సిపాలిటీ చైర్మన్ రేఖ యాదగిరి, బి జె ఎం సి డిప్యూటీ మేయర్ రవీందర్ రెడ్డి, కౌన్సిలర్లు ఉషారాణి, వల్లభనేని హైమాంజలి అనిల్ కుమార్, కావ్య శ్రీరాములు, శైలజ, మణికొండ మునిసిపాలిటీ ఫ్లోర్ రీడర్ రామకృష్ణారెడ్డి, మహిళా అధ్యక్షురాలు రూపా రెడ్డి, మైనార్టీ అధ్యక్షుడు బషీర్, తెలంగాణ ట్రేడ్ యూనియన్ ఉపాధ్యక్షురాలు లక్ష్మి శ్రీ, బత్తిని కీర్తి లత గౌడ్, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ వాళ్లకు ఎందుకు ఓటేయాలి?

(మొదటి పేజీ తరువాయి)

నెలకు 3000 పెన్షన్ ఇస్తాం 2014లో నరేంద్ర మోడీ జిందన్ ఖాతా లో 15 లక్షల రూపాయలు జమ చేస్తా అని అన్నాడు చేశాడా డిసెంబర్ 3 తర్వాత సిలిండర్ 400 కి ఇస్తాం ఫిబ్రవరిలో కొత్త రేషన్ కార్డులు ఇస్తాం తెలంగాణలో 24 గంటల కరెంటు దేశానికి అన్నం పెట్టేలా నెంబర్ వన్ రాష్ట్రంగా నిలిచాం తెల్ల రేషన్ కార్డ్ ఉన్నవాళ్ళకు కెసిఆర్ ధీమా ఐదు లక్షల బీమా అమలు చేస్తాం గల్ఫ్ ఉన్న వాళ్లకు ఐదు లక్షల బీమా గల్ఫ్ కు వెళ్లే వాళ్లకు ఐదు లక్షలతో కొత్త పథకం తీసుకువస్తాం చెరువులు భూములు కోల్పోయిన వాళ్లకు నష్టపరిహారం కూడా ఇస్తాం. కొత్త మండలాలు కొత్త భవనాలు తాసిల్దార్ కార్యాలయాలు కట్టిస్తాం వీర్నపల్లిలో కొత్త హాస్పిటల్ కట్టిస్తాను, పోడు భూములకు పట్టా ఇప్పించే బాధ్యత నాదే రాని వాళ్లకు కూడా ఇస్తాం. కాంగ్రెస్ వాళ్లకు ఎందుకు ఓటేయాలి ఎం పికిందు అని ఓట్లు వేయాలి కాంగ్రెస్ కు ఓట్లు వేస్తే పట్వారి వ్యవస్థ తీసుకువస్తారు అసైన్డ్ భూములకు పట్టాలు హక్కులు కల్పిస్తాం అని అన్నారు.

## ఎన్నికల వేళ.. వాట్సాప్ గోల

(మొదటి పేజీ తరువాయి)



ఆరోపణలు తిప్పకొట్టేలా నిత్యం చేపడుతున్న ప్రచారపర్వానికి సంబంధించిన చిత్రాలు, వీడియోలు రూపొందించేందుకు ప్రత్యేకంగా ఏజెన్సీలు, యూట్యూబ్ చానెళ్ల నిర్వాహకులతో ఒప్పందం కుదుర్చు కొని సోషల్‌మీడియా ప్రచార వ్యూహకర్తలకు రూ.లక్షలు చెల్లిస్తున్నారు.

### చూడలేక, చదవలేక ఓటర్లకు తిప్పలు..

ఇదంతా బాగానే ఉన్నా. ఎన్నికల వేళ సాంకేతిక పరి జ్ఞానం మితిమీరిపోతోంది. ముఖ్యంగా వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసి చేస్తున్న ప్రచారం సగటు ఓటర్లను ఇబ్బంది పెడుతోంది. ఫొటోలు, వీడియోలు, సమావేశ సమాచారాన్ని పదుల సంఖ్యలో ఒకేసారి గ్రూపులో పోస్టు చేస్తుండడం ఓటర్లకు విసుగు తెప్పిస్తోంది. గ్రామం, మండలం, నియోజకవర్గ స్థాయిలో ప్రధానపార్టీల నాయకులు వారికి తెలిసిన నెంబర్లతో గ్రూపులు ఏర్పాటు చేశారు. తమ గ్రూపులో ఎక్కువ మంది ఉన్నారని చెప్పుకోవడానికి వారి వద్ద ఉన్న నెంబర్లన్నీ కలుపుతున్నారు. ఏదైనా పార్టీకి చెందిన వాట్సాప్ గ్రూపులో ఓ వ్యక్తిని యాడ్ చేస్తే ఇష్టం ఉన్నా లేకున్నా మొహమాటంతో పోస్టులను చూడలేక, చదవలేక సతమతమవుతున్నారు. చేసేది లేక పొరపాటున ఎగ్జిట్ అయితే పార్టీ మనిషి కాదని, భావించే అవకాశం ఉందని గమ్మున ఉంటున్నారు. ఒకే గ్రూపులోనే పార్టీకి అనుకూలంగా, వ్యతిరేకంగా పోస్టులు పెడుతుండడంతో సామాన్య ఓటర్లు అయోమయానికి గురవుతున్నారు. పార్టీల ప్రచారచిత్రాలు, వీడియోలతో సెల్‌ఫోన్లలో నెట్ డాటా తొందరగా అయిపోతోందని, మళ్లీ డాటా రీచార్జికి డబ్బులు ఖర్చవుతున్నాయని పలువురు వాపోతున్నారు. ఏదీఏమైనా ఈ ఎన్నికల సీజన్‌లో వాట్సాప్, ఫేస్‌బుక్, యూట్యూబ్ ప్రచార లొల్లితో ఓటర్లకు తిప్పలు తప్పడం లేదు.

### విమర్శలు.. ప్రతి విమర్శలు

ఎన్నికల ప్రచారం పీక్ స్టేజ్ లో ఉంది. సమయం దగ్గర పడుతుండడంతో వచ్చిన ప్రతి ఒక్క అవకాశాన్ని సద్వినియోగపర చుకుంటున్నారు. నాయకులు వ్యక్తిగత, వృత్తిపర విషయాలను కూడా వదలకుండా ప్రచార అస్త్రాలను సంధిస్తున్నారు. నేర చరిత్ర కలిగిన అభ్యర్థులు.. అంటూ ఒక పార్టీ వర్గం విమర్శించగా... గత పాలనలో అక్రమ వసూళ్లకు పాల్పడ్డారంటూ.. ప్రతి సమాధానం ఇస్తున్నారు. అలాగే ఓ పార్టీకి చెందిన వ్యక్తి గుత్తేదారు అంటూ.. ఓ జాతీయ పార్టీ విమర్శలు చేస్తోంది. మాయల మరాఠీ అంటూ.. మాటల తప్ప చేతలు లేవని.. తిప్పి కొట్టారు. ఒక పార్టీ అభ్యర్థి అభివృద్ధి చేశాం.. సేవ చేయడానికి రాజకీయాలకు వచ్చామంటూ.. మరొక పార్టీ అభ్యర్థి గత ఎన్నికల్లో చాలా అభివృద్ధి చేశామని.. అభివృద్ధి పనులే గెలిపిస్తాయని.. ప్రభుత్వ వైఫల్యాలే.. తమకు అనుకూలాలని మరొక పార్టీ ఎవరికి వారే నిర్వహిస్తున్నారు

### ఓటర్ల ప్రభావం చూపేనా..?

భారత రాజ్యాంగం ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించింది. ఓటు వజ్రాయుధంగా మలుచుకొని నిజాయితీపరులను, సేవ చేసే వ్యక్తులను ఎన్నుకునే స్వేచ్ఛ, స్వాతంత్రం కల్పించింది. ఐదు సంవత్సరాలకు ఒకసారి వచ్చే ఎన్నికల్లో ఎన్నికల్లో సేవ చేసే నాయకుడిని ఎన్నుకోవాలని మేధావులు, విద్యావంతులు, యువత, సాధారణ ప్రజలు ఆలోచిస్తారు. ఎన్నికల్లో వారి రాజకీయ అనుభవం, వ్యక్తిగత జీవితం పై కూడా ఎన్నికలపై ప్రభావం చూపనుంది. ఈ నేపథ్యంలో.. నేర చరిత్ర కలిగిన అభ్యర్థుల పై ఏ మేరకు ఓటర్లు ప్రభావం చూపనున్నారో..? ఓటర్లు ఎటువైపు మొగ్గు చూపుతారో..? ఓటర్ల తీర్పు ఎలా ఉంటుందో.. నవంబర్ 30 వరకు వేచి చూడాల్సిందే.

## ప్రచార జోరు మీద ఉన్న బిఆర్ఎస్ నాయకులు



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా నవంబర్ 25 అక్షరం న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతున్న సందర్భంలో గులాబీ పార్టీ అభ్యర్థులు ప్రచార జోరు పెంచారు. కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు ఇంటింటా తిరుగుతూ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. బిఆర్ఎస్ మేనిఫెస్టోలోని అంశాలను వివరిస్తూ మరోసారి అవకాశం ఇవ్వాలంటూ పెద్దపెల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్ రెడ్డి ఎమ్మెల్యే గెలిపించాలని కోరుతూ ప్రజల్ని అభ్యర్థిస్తున్నారు. ఒకవైపు ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజా ఆశీర్వాద సభలో జనంలోకి వెళ్తుంటే అభ్యర్థులు సైతం ఇంటికి ప్రచారానికి చుట్టారు. నియోజకవర్గాల్లో మండలాలు, గ్రామస్థాయి నాయకులను కలుపుకుపోతూ బిఆర్ఎస్ అభ్యర్థులు ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వొడ్నాల శ్రీనివాస్, ఎంపిటిసి మాదాసు చంద్రు, ఉప సర్పంచ్ సదాటి కరుణాకర్ రావు , తుండ్ల రాజయ్య, కారు పాకుల కృష్ణ, మంతెన లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు

## కోటి 23 లక్షల 72 వేల 360 రూపాయలు విడుదల

**పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ -26 అక్షరం న్యూస్:** తనిఖీలలో ఇప్పటి వరకు జప్తు చేసిన కోటి 89 లక్షల 61 వేల 360 రూపాయల్లో, సంబంధిత వ్యక్తులు సమర్పించిన ఆధారాలను తనిఖీ చేసిన జిల్లా గ్రీవెన్స్ కమిటి , కోటి 23 లక్షల 72 వేల 360 రూపాయల నగదును విడుదల చేసినట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సరైన ఆధారాలు సమర్పించనందున 65 లక్షల 89 వేల రూపాయల నగదు విడుదల చేయలేదని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులకు ఎప్పటి కప్పుడు స్పందిస్తున్నామని, ఇప్పటి వరకు సి-విజల్ యాప్ ద్వారా ఇప్పటి వరకు 196 ఫిర్యాదులు, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా ఇప్పటివరకు 1590 ఫిర్యాదులు వచ్చాయని, వాటిని పరిష్కరించామని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## ఈవీఎం నమూనాబాక్స్‌తో మైనార్టీ జిల్లా నాయకుడు ప్రచారం



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) నవంబర్ 26:** రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలే స్టేషన్ ఘనపూర్ బిఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరిని భారీ మెజార్టీతో గెలిపిస్తాయని జనగామ జిల్లా మైనార్టీ సెల్ సెల్ జిల్లా నాయకుడు మహమ్మద్ బాషుమియా అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఈవీఎం నమూనా బాక్స్ తో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో కడియం శ్రీహరిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ధ్యేయంగా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పారదర్శంగా అందించడం జరిగింది అని తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని వినూత్న పథకాలు ప్రవేశపెట్టి పేదలకు అండగా నిలవడం జరుగుతుందని అన్నారు. ప్రజలు బిఆర్ఎస్ కు పట్టం కట్టాలని అన్నారు. ముచ్చటగా మూడోసారి కెసిఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని, స్టేషన్ ఘనపూర్ లో కడియం గెలుపు ఖాయమని అన్నారు. కడియంతోనే నియోజవర్గం మరింత అభివృద్ధి చెందడం జరుగుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# పద్మశాలీలందరూ బిఆర్ఎస్ పార్టీకి మద్దతు ఇవ్వాలి

**- జూలపల్లి మండల జడ్పిటిసి బొద్దుల**



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా నవంబర్ 26 అక్షరం న్యూస్:** మండల కేంద్రంలోని శ్రీ భక్త మార్కండేయ ఆలయంలో పద్మశాలి కుల బంధువులందరూ సమావేశ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు, పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండల జడ్పిటిసి బోద్దుల లక్ష్మణ్ హాజరయ్యారు.అనంతరం మండల సర్పంచ్ ఆడెపు శ్రీదేవి రాజు, పద్మశాలి సంఘ జిల్లా ప్రచార కార్యదర్శి వొడ్నాల శ్రీనివాస్ లు జడ్పిటిసికి నూలు దారాలతో సత్కరించారు. ఈ సందర్భంగా జడ్పిటిసి బోద్దుల మాట్లాడుతూ పద్మశాలిలకు మంచి ఆదరణ ఉన్నది మనం రాజకీయంగా వెనుకబడి ఉన్నాం అని అన్నారు. రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి మన పద్మశాలి లందరూ మద్దతు ఇవ్వాలని కోరారు. ఇతర పార్టీల నుండి చాలా మంది వస్తుంటారు పోతుంటారు. మనం అధికార పార్టీలోనే ఉన్నామని తెలియజేశారు. నేను కూడా ఎమ్మెల్యే టికెట్ ఆశించినప్పటికీ రాష్ట్రమంతటా సిట్టింగ్ స్థానాలకే పరిమితం చేసిందన్నారు . కెసిఆర్, కేటీఆర్ ముందు తరాలకు నాకు అవకాశం ఇస్తానన్నారు. పద్మశాలీలు ఎంత ఎదిగిన సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పిటిసిల వరకే అంకితమై ఉన్నామన్నారు. మన పద్మశాలీలందరూ ఐక్య భావంతో ఒకటే రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి మళ్ళీ బిఆర్ఎస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆడెపు శ్రీదేవి రాజు, పద్మశాలి సంఘ జిల్లా ప్రచార కార్యదర్శి వొడ్నాల శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు వేముల రామూర్తి,వొడ్నాల రాజయ్య, గోలి రమణయ్య, వొడ్నాల నరసయ్య, గోలి రంగయ్య, గోలి శ్రీనివాస్, చేరాల శంకర్, గోలి నరేష్, గోలి శ్రీరంగం బూర్ల రవి, నామని వెంకటేష్,పాషికంటి రవీందర్, కొండి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవం

**-ఏర్పాట్లు పూర్తి చేసిన ఆలయ నిర్వాహకులు**
**-తరలిరానున్న భక్తులు**
**-3న రథోత్సవ వేడుకలు**





**పెద్దపల్లి ప్రతినిధి నవంబర్ 26 (అక్షర న్యూస్):** పెద్దపల్లి మండలంలోని దేవునిపల్లి గ్రామంలో గల శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో సోమవారం స్వామి వారి కల్యాణ మహోత్సవం వేడుకలు వైభవంగా నిర్వహించడానికి ఆలయ నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రతి ఏటా కార్తీకమాసంలో బ్రహ్మోత్సవాల పేరిట భారీ ఎత్తున జాతర నిర్వహిస్తారు. కార్తీక పౌర్ణమి రోజు స్వామి వారి కల్యాణ మహోత్సవం వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. అలాగే రథోత్సవ వేడుకలకు లక్షలాది మంది భక్తులు వచ్చి తమ ఆరాధ్య దైవం లక్ష్మీనరసింహ స్వామికి మొక్కులు చెల్లించుకుంటారు. సోమవారం జరిగే స్వామి వారి కల్యాణ మహోత్సవానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం ఆలయ నిర్వాహకులు గ్రామ సర్పంచ్ కిషన్, ఎం పి టి సి పందిళ్ళ లక్ష్మణ్ ఆలయ కార్యనిర్వహణ అధికారి ముద్దసాని శంకర్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. సోమవారం ఉదయం లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో స్వామివారికి అమ్మవారికి పంచామృత అభిషేకాలు మరియు నవ కలశ ఆరాధన పూర్ణ కుంభ అభిషేకం, స్వామివారిని అమ్మవారిని పెళ్లి కొడుకుగా పెళ్లి కూతురు గా అత్యంత వైభవంగా అలంకరణ చేయనున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు కొండపాక లక్ష్మీనరసింహచారి ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 11 గంటల 15 నిమిషాలకు స్వామి వారి కల్యాణమహోత్సవంవైభవంగా ింంచేందుకుకళ్యాణ వేదికను ఏర్పాటు చేశారు. స్వామి వారి కళ్యాణ మహోత్సవం సందర్భంగా వచ్చే భక్తుల కోసం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నారు. అందుగులపల్లి గ్రామం నుండి 2 దారుల వెంట దేవాలయం చేరుకోవడానికి రోడ్డు శుభ్రం చేశారు. ఆలయ ప్రాంగణంలో భక్తుల కోసం చలువ పందిళు ఏర్పాటు చేశారు. ఆలయ ఆవరణం శుభ్రం చేసి వచ్చే భక్తులకు సౌకర్యంగా ఉండే విధంగా ఏర్పాటు చేశారు. భక్తుల రద్దీ నియంత్రించి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పెద్దపల్లి ఏసిపి ఎడ్ల మహేష్ పర్యవేక్షణలో సిఐ బర్ల అనిల్ కుమార్, ఎస్సైలు బసంత్ నగర్ వెంకటేష్, పెద్దపల్లి మహేందర్, ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు.

# కొత్తగూడెంలో కూనంనేని గెలుపు మనందరి గెలుపు

**- కూనంనేని నీ గెలిపించి కొత్తగూడెం అభివృద్ధికి తోడ్పాటును ఇవ్వండి..**




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్ 26/ అక్షరం న్యూస్ :** కాంగ్రెస్, సిపిఎం, టీజేఎస్, టిడిపి బలపరుస్తున్న సిపిఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు ని గెలిపించాలని రామవరంలో మార్కెట్లో షాప్ టు షాప్ ప్రచారం ఆదివారం నిర్వహించారు. అనంతరం సిపిఐ జిల్లా కౌన్సిల్ మెంబర్ ఫహీమ్ దాదా మాట్లాడుతూ నీళ్లు, నిధులు,నియామకాలు, నినాదంతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో నిధులు లేక అప్పుల రాష్ట్రాన్నిగా, నియామకాలు లేక నిరుద్యోగం పెరిగిపోయి రాష్ట్రాన్ని రావణ కాష్టగా మార్చిన బిఆర్ఎస్ పార్టీని ఓడించాలని ఆయన ప్రజలకు కోరారు. మిత్రపక్షాల పొత్తులో భాగంగా సిపిఐ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కూనంనేని సాంబశివరావు ని గెలిపించి కొత్తగూడెం అభివృద్ధికి ప్రజలు తోడ్పాటుని అందించాలని, 40 సంవత్సరాల నుండి కొత్తగూడెం ప్రజలలో మమేకమై ప్రతి ఇంటిలో కుటుంబ సభ్యుడిగా మెలిసినడనీ, కరోనా సమయంలో కొత్తగూడెం ప్రజలకు ఆక్సిజన్,కిరాణం, కరోనా కిట్లు పంపిణీ చేసి కొత్తగూడెం ప్రజలకు మనోధైర్యాన్ని ఇచ్చిన ఏకైక నాయకుడు కూనంనేని అన్నారు. ఓడిపోయిన వెంటనే కొత్తగూడెం ప్రజల్ని గాలికి వదిలేసి వెళ్లిపోయి వ్యాపారులు చేసుకున్న వ్యక్తి ఐదు సంవత్సరాల తర్వాత తిరిగి నామినేషన్ చివరి తేదీన వచ్చి కొత్తగూడెం ప్రజలకు ఓటులు అడుగుతా ఉంటే విచిత్రంగా ఉందని ఎద్దేవా చేశు. గెలిచినా ఓడినా ప్రజల మధ్యలో ఉండి వారి కష్టసుఖాల్లో భాగస్వామ్యం పంచుకున్న కూనంనేని సాంబశివరావు ని అత్యధిక మెజార్టీతో గెలిపించి కొత్తగూడెం ప్రజలు ఆశీర్వదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గురుమూర్తి, ఖయ్యూం, అల్లకొండ సాయిలు, రసూల్, యూసుఫ్, రణధీర్, శివ,జానీ,తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి



- సీఐ గడిగోప్పుల సతీష్

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) నవంబర్ 25 అక్షరం న్యూస్:** ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని మంథని సీఐ గడిగోప్పుల సతీష్ సూచించారు.. ఆదివారం రామగిరి మండలం రామగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో గల సెంటినరీ కాలనీ లో మంథని సీఐ జి సతీష్ ఆధ్వర్యంలో కేంద్ర సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగినది. ఈనెల 30వ తారీఖున తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఫ్రీ ఇన్సిడెంట్ ఆఫ్ ఎలక్షన్స్ గా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది. ఎవరు కూడా అవాంఛనీయ సంఘటనలకు పాల్పడకుండా, శాంతి భద్రతలను కాపాడుతూ శాంతియుత వాతావరణం లో ఎలక్షన్స్ సజావుగా జరిగే విధంగా ప్రతి ఒక్కరు తోడ్పడాలని తెలిపారు. ఈ ఫ్లాగ్ మార్చ్ లో రామగిరి ఎస్ఐలు కటికే రవి ప్రసాద్, దివ్య, మంథని ముత్తారం ఎస్సై ఏ మధుసూదన్ రావు, మంథని ఎస్ఐ లు కిరణ్, రాణి , కేంద్ర సాయుధ బలగాల సిబ్బంది మరియు రామగిరి పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దాసరి ఉష గెలుపు కోసం యావత్ తెలంగాణ వేచి చూస్తుంది




- తెలంగాణ పద్మశాలి రాష్ట్ర సంఘం

**పెద్దపల్లి టౌన్ నవంబర్ 26 అక్షరం న్యూస్:** పెద్దపల్లి నియోజకవర్గంలో బిఎస్పి ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉషా గెలుపు కోసం పద్మశాలీలు కృషి చేసి ఐక్యత చాటాలని తెలంగాణ పద్మశాలి రాష్ట్ర సమితి నేడు బీఎస్పి ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష కి మద్దతు తెలపడం జరిగింది. అనంతరం హన్మకొండ జిల్లా అధ్యక్షులు డాక్టర్ చందా మల్లయ్య మాట్లాడుతూ పద్మశాలీలు రాజకీయంగా రాణించి అభివృద్ధి కోసం పాటుపడాలని, బహుజన కుటుంబాల అభివృద్ధి కోసం పాటుపడాలని అన్నారు, ఒక దాసరి ఉష గెలుపు తెలంగాణ రాష్ట్రంలో బీసీ సమాజం తలెత్తుకునే విధంగా చూస్తుందన్నారు,అగ్రకులాలు ఇచ్చే తాయిలాలకు ఆశపడి బహుజన బిడ్డను మోసం చేయొద్దని అన్నారు ఓటు అనే ఆయుధంతో అగ్రవర్ణాలకు బుద్ధి చెప్పాలన్నారు ఏదేమైనా పెద్దపెల్లి గడ్డపై ఒక బహుజన బిడ్డగా పద్మశాలి ముద్దుబిడ్డగా మీ ముందుకు వచ్చిన దాసరి ఉష గారిని భారీ మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపే బాధ్యత ప్రతి బహుజన బిడ్డపై ఉందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పద్మశాలి రాష్ట్ర సంఘం నుండి హన్మకొండ జిల్లా అధ్యక్షులు డాక్టర్ చంద మల్లయ్య, పెద్దపల్లి పట్టణ కౌన్సిలర్ పోతాను పురుషోత్తం, హనుమకొండ జిల్లా అధ్యక్షులు, వేముల వెంకన్న మహబూబాద్ జిల్లా అధ్యక్షులు, చిలగాని సుదర్శన్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ, సామల సత్యనారాయణ జిల్లా ప్రధాన కార్యదర్శి, బొద్దుల ఓం ప్రకాష్ మంచిర్యాల జిల్లా ప్రచార కార్యదర్శి, బొద్దుల రమేష్ మహుబాద్ జిల్లా కార్యదర్శి, వేముల వెంకటేశ్వర్లు మహబాద్ జనరల్ సెక్రటరీ, వేముల సాగర్ మహబూదాబ్ యూత్ అధ్యక్షులు, బండారి రాజేశం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ, మంచిర్యాల జిల్లా యూత్ ప్రెసిడెంట్ ఉడుత చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.


# కెసిఆర్ పాలనలో అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు



– కో ఆప్షన్ సభ్యులు ఎండి ఇబ్రహీం

**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా నవంబర్ 26 అక్షరం న్యూస్:** కెసిఆర్ పాలనలో అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని కో ఆప్షన్ సభ్యులు ఎండి ఇబ్రహీం అన్నారు. కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఒక్కరు బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి పెద్దపల్లి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా కోఆప్షన్ సభ్యులు ఎండి ఇబ్రహీం మాట్లాడుతూ 2014 ముందు 2023 సంవత్సరంతో పోలిస్తే ఈ పది సంవత్సరాల జరిగిన అభివృద్ధిలో భాగంగా నాడు రైతు ఇంట్లో నిద్రలేని పరిస్థితి కరెంటు కష్టాలు మరియు నీళ్ల కష్టాలు ఉండేవని అన్నారు. ఇలాంటి కష్టాలు లేకుండా రైతు కోసం పనిచేసే పార్టీ అంటే బిఆర్ఎస్ పార్టీ అన్నారు. అనంతరం కచ్చితంగా ప్రజలందరూ గుర్తించేలా ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందుతున్నాయంటే కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, రైతు బంధు రైతు బీమా, దళిత బంధు, బీసీ బందు ప్రతి ఒక్కరికి అర్హులైన వారికి అందుతున్నాయి అన్నారు. ప్రతి ఒక్క ఇంటికి కూడా ఎలాంటి దళారులు మధ్యవర్తి లేకుండా ప్రతి ఇంటికి నేరుగా చేరుతున్నాయి అని అంటే అది ఒక కేసీఆర్ యొక్క గొప్పతనం అని అన్నారు. కెసిఆర్ గారి ముందు చూపు ఆలోచన బట్టి మనం వేరే పార్టీ సీఎం ఎవరు తెలియదు ఏదైతే అభివృద్ధి చేసే సీఎం కేసీఆర్ ను మరోసారి ముఖ్యమంత్రిగా చూడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మాదాసు సువర్ణ, చంద్రు, ఉప సర్పంచ్ సదాటి కరుణాకర్ రావు , వార్డు సభ్యులు రానవేన మానస, జాలిగం రఘు, పోచంపల్లి లక్ష్మి, గ్రామ శాఖ అధ్యక్షులు సారంగపాణి, నాయకులు దండి అజయ్, సంపత్ రాములు, కుమార్, జాలిగం రాజ్ కుమార్, తాండ్ర అనిల్, రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయానికి నిర్మాణానికి 5లక్షలుఅందజేత








మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ నవంబర్ 26(అక్షరం న్యూస్) గంగారం మండలం లోని దుబ్బగూడెం గ్రామ పంచాయతీ మామిడి గూడెం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ నిర్మాణానికి అదే గ్రామానికి చెందిన జనగాం రామారావు భార్య సాంబలక్ష్మి కుమారులు ప్రకాష్ ప్రశాంత్ కుతురు అను పేర్ల మీద ములుగు గట్టమ్మ దేవాలయ సమీక్షంలో సాయిరాం ట్రేడింగ్ కంపెనీ ఓనర్ జనగాం రామారావు రూ5లక్షలువిరాళంచెక్కును స్థానిక సర్పంచ్ ఈసం కాంతారావు ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు ఈసందర్భంగా విరాళం ఇచ్చిన జనగాం రామారావు ను ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు జనగాం వెంకన్న (అంకుల్) ఉపసర్పంచ్ సురేష్ గాందేర్ల సారయ్య మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గోగు సుధాకర్ జనగాం విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## బాన్సువాడ నియోజక వర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి రవీందర్ రెడ్డి గెలుపు ఖాయం:అక్బర్



**మద్నూర్ / నవంబర్ 26(అక్షరం న్యూస్ – కామారెడ్డి ):** బాన్సువాడ నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఏనుగు రవీందర్ రెడ్డి ప్రజల ఆశీర్వాదం తో భారీ మెజారిటీతో గెలపొందటం జరుగుతుందని మాజీ వార్డు మెంబర్ అక్బర్ తెలిపారు. బాన్సువాడ నియోజక వర్గం ప్రజలు మార్పు కోరకోవడం జరుగుతుందని తెలిపారు. వాడ వాడ కు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ సైనికులు గెలుపు కోసం కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. గత ఎన్నికల్లో బి. ఆర్. ఎస్. పార్టీ ప్రజలకు మోసపూరిత వాగ్దానాలు చేసి ఇచ్చిన హామీలను నేరవేర్చకుండా మోసం చేసిన విషయాన్ని ఓటర్లు గుర్తు పెట్టుకోవడం జరిగిందని తెలిపారు. బాన్సువాడ మున్సిపల్ వార్డులు 1, 2, 3, 15 లలో అక్బర్ తన కార్యకర్తలతో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి ఏనుగు రవీందర్ రెడ్డి గెలుపు కొరకు సహాకారం అందించాలని కోర్తున్నారు. బి. ఆర్. ఎస్. పార్టీ వైఫల్యాలు, అక్రమ దౌర్జన్యాలు, రైతులకు ఇచ్చిన లక్ష రూపాయలు ఇప్పటి వరకు మాఫీ కాకుండా రైతులు పడుతున్న అష్టకష్టాలు ప్రజలు తెలియ జేయడం జరుగుతుంది.నవంబర్ 30న ప్రతి ఒక్కరు తమ అమూల్యమైనా ఓటు హక్కును సద్వినియోగం చేసుకొని హస్తం ( చెయ్యి ) గుర్తుకు ఓటు వేసి రవీందర్ రెడ్డి గెలుపులో భాగస్వామ్యం కావాలని ఇంటింటికి తిరుగుతూ రవీందర్ రెడ్డి గెలుపు కొరకు అక్బర్ ప్రచారా భాగంగా కృషి చేయడం జరుగుతుంది. ప్రజలు కూడా సానుకూలంగా స్పందిస్తూ హస్తం మన నేస్తం అంటున్నారు.

## బీఆర్ఎస్ పార్టీకి మళ్లీ పట్టం కట్టండి

**- మాజీ రాజ్యసభ సభ్యులు కెప్టెన్ లక్ష్మీకాంతారావు.**



**కరీంనగర్/సైదాపూర్,నవంబర్26(అక్షరం న్యూస్):**అభివృద్ధిని చూడండి బీఆర్ఎస్ పార్టీకి మళ్లీ పట్టం కట్టండిని,కాంగ్రెస్ మాటలు నమ్మవద్దని మాజీ రాజ్యసభ సభ్యులు కెప్టెన్ లక్ష్మీకాంతారావు అన్నారు.ఆదివారం మండలంలోని అమ్మనగుర్తి, బొమ్మకల్,ఎక్లాస్ పూర్,దుద్దెనపల్లి గ్రామాలలో మాజీ రాజ్యసభ సభ్యులు కెప్టెన్ లక్ష్మీకాంతారావు తన కుమారుడు హుస్నాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సతీష్ కుమార్ కు మద్దతుగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.అభివృద్ధి చేస్తున్న బీఆర్ఎస్ పార్టీని గెలిపించుకోవాలని,కేసీఆర్ ను మూడోసారి ముఖ్యమంత్రి చేసుకోవాలని,హుస్నాబాద్ ఎమ్మెల్యేగా సతీష్ కుమార్ ను గెలిపించుకోవాలని అన్నారు.కాంగ్రెస్ పార్టీ దేశాన్ని 60 సంవత్సరాలు పాలించి చెయ్యని అభివృద్ధి ఈ తొమ్మిదిన్నర ఏళ్లలో బీఆర్ఎస్ పార్టీ చేసి చూపించిందని, అభివృద్ధి నిరోధకులైన కాంగ్రెస్ పార్టీ నాయకుల మాయమాటలను నమ్మవద్దని ప్రజలకు సూచించారు.ఇక్కడ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కొండ గణేష్ ప్రజాప్రతినిధులు,బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,మహిళలు పాల్గొన్నారు.

## ఓటమి భయంతోనే ప్రేమ్ సాగర్రావు తప్పుడు ప్రచారం చేస్తున్నాడు

**- మంచిర్యాల బిఆర్ఎస్ అభ్యర్థి దివాకర్రావు**



**మంచిర్యాలబ్యూరో,నవంబరు26, (అక్షరం న్యూస్) :** ఓటమి భయంతోనే కాంగ్రెస్ పార్టీ మంచిర్యాల అభ్యర్థి ప్రేమ్ సాగర్ రావు తప్పుడు ప్రచారం చేస్తున్నట్లు బిఆర్ఎస్ పార్టీ మంచిర్యాల అభ్యర్థి నడిపెల్లి దివాకర్ రావు అన్నారు.ఆ క్రమంలో చూస్తే..జిల్లా కేంద్రంలోని మంచిర్యాల పట్టణంలో గల ఆయన సొంత నివాసంలో ఆదివారం బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సమావేశం నిర్వహించారు.ఆ సందర్భంగా దివాకర్ రావు మాట్లాడుతూ.. పిఎస్ఆర్ చేసిన వ్యాఖ్యాలను ఆయన తీవ్రంగా ఖండించారు.కాగా దివాకర్ రావు ప్రజలకు నిస్వార్థంగా సేవ చేస్తున్నాట్లు గుర్తు చేశారు.ఆ ప్రేమ్ సాగర్ రావు ఓటమి భయంతో తప్పుడు ఆరోపణలు ఆయనపై చేస్తున్నాడని ప్రకటించారు.అరాచకాలు, అక్రమాలు,ప్రజల భూములు కబ్జాలు చేస్తే ప్రజలు తిరగబడుతున్నార న్నారు. ప్రేమ్ సాగర్ రావు ఆస్తుల వివరాలపై ఎన్నికల అఫిడవిట్ లో తప్పుడు సమాచారం ఇచ్చారన్నారు.రాష్ట్రంలో బిఆర్ఎస్ పాలన,దివాకర్ రావు హయాంలో మంచిర్యాల ప్రశాంతంగా ఉందని వివరించారు.స్వంత పార్టీ నాయకుల పై దాడులు చేయించిన చరిత్ర ప్రేమ్ సాగర్ కు ఉందని ఆయన ఆరోపించారు.ప్రజాస్వామ్యం,చట్ట పరిధిలో తాను పని చేస్తున్నాట్లు పేర్కొన్నారు.ఈ తరుణంలో ప్రజా బలంతో మంచిర్యాల గడ్డ పై గులాబీ జెండా ఎగురుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## బీజేపీ గెలుపు ఖాయం

**- సామాజిక కార్యకర్త దాన్ గట్ల అరుణ్ కుమార్**



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 26/ అక్షరం న్యూస్ :** రాజేంద్రనగర్ నియోజకవర్గం లో భారీ మెజార్టీతో బిజెపి అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డి గెలబోతున్నారని సామాజిక కార్యకర్త దాన్ గట్ల అరుణ్ కుమార్ జోష్యం చెప్పారు. ఈ మేరకు ఆదివారం ఆయన మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుండి రాజేంద్రనగర్ నియోజకవర్గం లో అభివృద్ధి కుంటిపడిందని అన్నారు. ఈ సారి తోకల శ్రీనివాస్ రెడ్డి గెలుపుతో రాజేంద్రనగర్ నియోజకవర్గం అభివృద్ధిలో దూసుకుపోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మొట్టమొదటిసారిగా ఒక చదువుకున్న అభ్యర్థి బిజెపి తరఫు నుంచి రాజేంద్రనగర్ నియోజకవర్గం లో పోటీ చేస్తున్నారని, అలాంటి నాయకున్ని ఆదరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వెల్లడించారు. ప్రజలు ఒకసారి విద్యావంతుడైన తోకల శ్రీనివాస్ రెడ్డికి అవకాశం ఇచ్చి మన భవిష్యత్తు మార్పుకు తోకల శ్రీనివాస్రెడ్డికి అవకాశం కల్పించాలని కోరారు. ఈ నెల 30 వ తేదీన జరగబోయే ఎన్నికల్లో ప్రతి వ్యక్తి బిజెపికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# మళ్లీ బాన్సువాడలో పోచారం హవా



**- అభివృద్ధి వైపు నియోజక వర్గ ప్రజలు.**
**- అర్హులైన వారికీ డబుల్ బెడఉరూమ్ ఇండ్లు.**
**- కాంగ్రెస్ బీజేపీ పై నియోజక వర్గ ప్రజలు అనాసక్తి.**
**- ఒక్కరి కోసం కుటుంబ సభ్యులు ప్రచారంలో నిమగ్నం.**
**- నియోజక వర్గంలో విద్య, వైద్యం ద్వారా సేవాలు.**
**- ప్రచారంలో నిమగ్నమైన భాస్కర్, సురేందర్ రెడ్డి.**
**- బి. ఆర్. ఎస్ ప్రభుత్వం ద్వారానే మైనారిటీలకు హక్కులు.**
**- ఉర్దూ డిగ్రీ కళాశాలతో మైనారిటీలకు ఉన్నత విద్య.**
**- కెసిఆర్ ఆశీర్వాదంతో నియోజక వ్వర్గం అభివృద్ధి.**

**మద్నూర్ / నవంబర్ 26( అక్షరం న్యూస్ - కామారెడ్డి ):** బాన్సువాడ నియోజక వర్గం ఎన్నికలు బి. ఆర్. ఎస్. పార్టీ అభ్యర్థి పోచారం శ్రీనివాస్ రెడ్డి వైపు అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా మొగ్గు చూపడం జరుగుతుంది. నియోజక వర్గం ప్రజలు అభివృద్ధి ఆకాంక్షను కోరకోవడం జరుగుతుంది. స్థానికుడిగా ఉంటూ నియోజక వర్గం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలు క్షణాలలో పూర్తిచేసి వారికీ పార్టీ సేవాలు పోచారం శ్రీనివాస్ రెడ్డి అందిస్తున్న సేవాలకు గాను ఓటర్లు మరో సారి కారు గుర్తుకు ఓటు వేసి పోచారం విజయంలో భాగస్వామ్యం కావడం జరుగుతుంది. ఎటు చుసిన ఓటర్లు నియోజక వర్గం అభివృద్ధి ప్రదాత పోచారం కు మరో సారి భారీ మెజారిటీతో గెల్పించడానికి సిద్ధంగా ఉన్నారు. పెద్ద వారితో పాటు నవ యువకులు ఓటు హక్కు కలిగిన వారు కూడా పెద్ద ఎత్తున ప్రచారం లో పాల్గొని వాడ వాడ కు తిరుగుతూ కారు జోరు ను పెంచడం జరుగుతుంది. ఆదివారం రోజున పోచారం శ్రీనివాస్ రెడ్డి సోమేశ్వర్, దేశాయి పేట్, పోచారం, ఖతలాపూర్, మొగలన్ పల్లి గ్రామాలలో ప్రచారంలో పాల్గొన్నారు. పోచారం రాకతో గ్రామాలలో ఎన్నికల ప్రచారం గులాబీ మాయంగా మారింది. ప్రచారం లో పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ బాన్సువాడ నియోజక వర్గం అన్ని రంగాలలో అభివృద్ధి పర్చడం జరిగిందని తెలిపారు. బి. ఆర్. ప్రభుత్వం ముఖ్యంగా గ్రామాలకు మౌలిక సదుపాయాలు, సౌకర్యాలు, బిటి రోడ్లు, మురికి కాలువలు, పరిశుభ్రత, పారిశుధ్యం పై పంచాయతీ కార్మికుల ద్వారా సేవాలు అందించి గ్రామీణ ప్రజలకు గ్రామ పంచాయతీ ద్వారా సేవాలు అందించడం జరుగుతుందని తెలిపారు. బి. ఆర్. ఎస్. ప్రభుత్వం పేద ప్రజలకు ఊయోగ పడే విద్య, వైద్యం పై ప్రత్యక దృష్టి వహించి సేవాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రచార భాగంగా ఆయా పార్టీలు కాంగ్రెస్ బీజేపీ పార్టీ అభ్యర్థులు మాయ మాటలు చెప్పి డబ్బులు, మద్యం పంచి మీ ఆరోగ్యలను పాడు చేయడం తప్ప మీ వ్యక్తిత్వ వికాసానికి, మీ కుటుంబం మంచి గురించి ఆలోచించారాని తెలిపారు. బాన్సువాడ నియోజక వర్గాన్ని ఒక జిల్లా స్థాయి లాగా అభివృద్ధి పర్చడం జరిగిందని తెలిపారు. బాన్సువాడ కేంద్రం లో విద్య హాబ్ గా పేద ప్రజల ఆరోగ్యం ఎల్లపుడు బాగా ఉండాలనే ఆలోచనతో ప్రభుత్వ ఆసుపత్రి, మాత శిశు ఆసుపత్రి, గ్రామాలలో పల్లె దావఖానాలు నెల కొల్పి వైద్యుల సహాకారం తో పేద ప్రజలకు సేవాలు అందించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ఆశీర్వాదం తో మళ్ళీ మూడవ సారి బి. ఆర్. ఎస్. ప్రభుత్వం ఖాయం అని తెలిపారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రమాణం చేసి ప్రజలు కొరకునే పాలనను అందించడం జరుగుతుందని తెలిపారు. అధికారంలోకి రాగానే 400 వందలకు గ్యాస్ బుట్టి అందించడం జారీగుతుందని తెలిపారు. వికలాంగులకు 3 వేల రూపాయల నుండి 4 వేల రూపాయలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ద్వారా ఆడ బిడ్డ కూతురు పెళ్లి సంబురాలుగా నిర్వహించుకునే విధంగా 1,00116 (ఒక లక్ష నూట పదహారు రూపాయలు ) ఆర్థిక సహాకారం చెక్కు రూపంలో పెళ్లి కూతురు తల్లి బ్యాంకు అకౌంట్ లో జమా చేయడం జరుగుతుందని తెలిపారు. ఆసరా పెన్షన్లు, ఒంటరి మహిళా పెన్షన్లు, వికలాంగుల పెన్షన్లు, రైతు భీమా, రైతు బందు, గొల్ల కుర్మలకు సబ్సిడీ గొర్రెల పంపిణి, అమ్మబడి, రైతులకు 24 గంటల ఉచిత కరెంటు, పండించిన పంటలకు గిట్టుబాటు ధర, దళితులకు దళిత బందు, బీసీ బందు, మైనారిటీ బందు అనే సంక్షేమల ద్వారా బి. ఆర్. ఎస్. ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేసి లబ్ధిచేకూర్చడం జరుగుతుందని తెలిపారు. రైతులకు పంటలు పండించుకోవడానికి 24 గంటల ఉచిత కరెంటు ఇస్తున్న ఘనత బి. ఆర్. ఎస్. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకం అని తెలిపారు. పేద వాడి పిల్ల వాడు కూడా ఆంగ్ల మద్యమం లో ఉచితంగా చదువుకోవడానికి ప్రతి నియోజక వర్గంలో రెండు మూడు గురుకులాల ద్వారా వారికీ ఉచిత విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో మన ఊరు మన బడి ద్వారా పాఠశాలలకు మహర్దశా విద్యార్థులకు ఆహ్లాదకరంగా ఏర్పడే వాతావరణం కల్పించి నాణ్యమైనా విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. ముస్లిం మైనారిటీ విద్యార్థులకు మైనారిటీ బాల బాలికల గురుకులాల ద్వారా ఆంగ్ల మద్యమం ద్వారా ఉచిత విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. బాన్సువాడ కేంద్రంలో ఉర్దూ ఉన్నత విద్య కొరకు ఉర్దూ డిగ్రీ కళాశాల మంజూరు చేసి విద్యార్థులకు ఉన్నత విద్య అందిస్తున్న విషయాన్నీ గ్రామాలలో ప్రచార భాగంగా ఓటర్లను అవగానా కల్పించి కారు జోరుకు నందిపలకడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారు ప్రజలు కూడా పోచారం శ్రీనివాస్ రెడ్డి అమలు పరుస్తున్న అభివృద్ధి కి ఆకర్షతులై కారు జోరుకు మేము కూడా మద్దతు అంటూ గ్రామీణ ప్రజలు బి. ఆర్. ఎస్. అభ్యర్థి పోచారం శ్రీనివాస్ రెడ్డి కు మద్దతు పలుకడం జరుగుతుంది. ఎన్నికల ప్రచారం లో నియోజాకా వర్గం ప్రజా ప్రతినిధులు, కార్యంకర్తలు పాల్గొన్నారు.

# పేదల పాలిట ఆశాజ్యోతి సీఎం కేసీఆర్

**- సీఎం కేసీఆర్ చేతుల్లోనే రాష్ట్రం సుభిక్షం.**
**- సీఎం పాలనలోనే అన్ని వర్గాలకు సమన్యాయం.**
**- కోట్లాది రూపాయలతో రామగుండం అభివృద్ధి.**
**- రామగుండం శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్.**



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/నవంబర్ 26/అక్షరం న్యూస్:** రాష్ట్రంలోని పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరంగా కృషి చేస్తూ.. పేదల పాలిట ఆశాజ్యోతిగా సీఎం కేసీఆర్ నిలిచారని రామగుండం శాసనసభ బిఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. ఆదివారం రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 29వ, 37వ డివిజన్లో ఆయన ప్రజా ఆశీర్వాద యాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా మహిళలు ఆయనకు మంగళహారతులతో స్వాగతం పలకరు. అనంతరం ఇంటింటికి తిరుగుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ సంక్షేమ పథకాలను అదేవిధంగా బిఆర్ఎస్ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 55 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ప్రాంతం చీకటిమయమైందని అన్నారు. ఎటువంటి సంక్షేమం లేకుండా ప్రజలు దుర్భరమైన జీవితాన్ని గడిపారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ప్రజలు సంక్షేమ పథకాలతో సంతోషంగా జీవిస్తున్నారని ఆయన అన్నారు. రాష్ట్రంలోని అన్నీ వర్గాలకు సమన్యాయం జరుగుతుందని అన్నారు. రైతుబంధు, రైతు భీమా, కల్యాణలక్ష్మి, షాదిముభారక్, ఆసరా పెన్షన్ తదితర పథకాలను అమలు చేశారని అన్నారు. సిఎం కెసిఆర్ నేతృత్వంలో ప్రజలు సుభిక్షంగా ఉంటున్నారని ఆయన అన్నారు. సింగరేణి సంస్థలో వారసత్వపు హక్కును పునరుద్ధరించిన ఘనత సిఎం కెసిఆర్ దేనని ఆయన అన్నారు. అంతేకాకుండా రామగుండం నియోజకవర్గంలో కొట్లాది రూపాయలతో అభివృద్ధి చేశానని ఆయన తెలిపారు. స్థానిక ప్రజానీక ఆరోగ్యం కోసం మెడికల్ కళాశాలలో ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఉచితంగా కార్పొరేట్ వైద్యం జరుగుతుందని.. ప్రజల సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రాబోయే రోజుల్లో ప్రజలకు మెరుగైన సంక్షేమ అందించడానికి మేనిఫెస్టోను విడుదల చేశారని అన్నారు. రూ.400లకే గ్యాస్ సిలిండర్, సన్న బియ్యం, ప్రతి రేషన్కార్డు కు భీమా సౌకర్యం, ప్రతి ఆడబిడ్డకు సౌభాగ్య లక్ష్మి పేరిట రూ.3వేలు సైదర సంక్షేమాలను అమలు చేయనున్నట్టు ఆయన తెలిపారు.మంచి చేసే నాయకుడికి ప్రజలు ఎల్లప్పుడూ అండగా ఉంటారని.. ఇంతటి గొప్ప పాలన చేస్తున్నా ముఖ్యమంత్రి కేసీఆర్ కి రాబోయే ఎన్నికల్లో మద్దతుగా నిలవాలని.. కారు గుర్తుకు ఓటు వేసి రుణం తీర్చుకోవాలని ఎమ్మెల్యే చందర్ కోరారు. వేరువేరుగా జరిగిన కార్యక్రమాల్లో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కౌశిక హరి, డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక రావు, కార్పొరేటర్ పెంట రాజేష్, కొమ్ము వేణు, నాయకులు సిరికొండ విజయ్, చెలుకలపల్లి శ్రీనివాస్, సురేష్, నూనె శరత్, నీలారపు రవి, పర్లపల్లి బాబు, మైస రవి, ఏంటి బాబా, రవి శ్రీకాంత్ కిషోర్, తిరుమల్ శ్రీను సాగర్, చింటూ, ఉదయ్ పొనగంటి కుమార్ సురేష్ మల్లేష్ అరుణ్ బోండాల శ్రీను రామలక్ష్మి మౌనిక అరుణ పద్మ తదితరులు పాల్గొన్నారు. అనంతరం 300 మంది యువకులు పార్టీలో చేరగా, వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# దొంగ మొక్కులు మొక్కుతున్న కాంగ్రెస్ పార్టీని నమ్మవద్దు

- ఎల్లంపల్లి ప్రాజెక్టు భూనిర్వసీతులకు అన్యాయం చేసింది కాంగ్రెస్.
- తెలంగాణ ప్రజలను కంటికి రెప్పలా కాపాడుతుంది సీఎం కేసీఆర్.
- మీ బిడ్డను నేను ఆదరించండి... కారు గుర్తుకు ఓటు వేసి దీవించండి.
- రామగుండం ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్.



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/నవంబర్ 26/అక్షరం న్యూస్:** ఎన్నికలు రాగానే దొంగ మ్నెక్కులు మ్నెక్కుతూ లేనిపోని వాగ్ధానాలు చేస్తూ ప్రజలను మోసం చేసే మాటలు చెబుతున్నా కాంగ్రెస్ పార్టీని నమ్మితే మన జీవితాల బుగ్గిపాలవుతాయని,తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చావు నోట్లో తల పెట్టి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి సంక్షేమ అభివృద్ధి లో దేశానికే ఆదర్శంగా మన రాష్ట్రాన్ని నిలిపిన కెసిఆర్ కి బీఆర్ఎస్ పార్టీకి మద్దతుగా నిలవాలని రామగుండం ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. శనివారం రాత్రి అంతర్గాం మండలం మూర్ ముర్ ఎల్లంపల్లి గ్రామాల్లో ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తో పాటు రామగుండం బీ.ఆర్.ఎస్ పార్టీ ఎన్నికల ఇంచార్జ నారదాసు లక్ష్మణ్ రావు నాయకులు కౌశిక హరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...55 ఏళ్ల కాంగ్రెస్ పరిపాలన మూలంగానే ప్రజలకు కష్టాలు వచ్చాయని అన్నారు. కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ప్రజలంతా అరిగోస పడ్డారని వారి నమ్మితే గోసపడుతామని మోసపోతాం అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలను కంటికి రెప్పలా కాపాడుతూ ప్రతి ఇంటికి సంక్షేమ పథకాన్ని అందిస్తున్నాసీఎం కేసీఆర్ కి ప్రజలందరూ అండగా ఉండాలని అన్నారు. కాంగ్రెస్ హాయంలో ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్మాణం కోసం తమ భూములు త్యాగం చేసిన భూనిర్వసితులకు సరైనా పరిహారం ఇవ్వకుండా అన్యాయం చేసింది కాంగ్రెస్ పార్టీ అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రూపొందించిన బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో సకల జనుల సంక్షేమయోగ్యంగా ఉందని, ఎమ్మెల్యే, రామగుండం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. ఈ మేనిఫెస్టోలో గత పథకాల కొనసాగింపుతో పాటు, వాటికి మరింత ఆర్థిక లబ్ధిని చేకూర్చుతూ కొత్త పథకాలను ప్రవేశపెట్టారన్నారు. గత ప్రభుత్వాల హయాంలో రూ.200 ఉన్న 'ఆసరా పెన్షన్' ను కెసిఆర్ ముఖ్యమంత్రిగా రూ.2,016కు పెంచడం జరిగిందని, తిరిగి అధికారంలోకి రాగానే దశలవారీగా రూ.5,016కు పెంచుతామన్నారు. అలాగే దివ్యాంగుల పెన్షన్ ఇటీవలే రూ.4,016కు పెంచడం జరిగిందని, నూతన ప్రభుత్వ హయాంలో 6 వేలకు పెంచుతామన్నారు. పంట పెట్టుబడి సాయం 'రైతు బంధు' ప్రవేశపెట్టింది కేసీఆర్ నని ప్రస్తుతం 10వేల రూపాయలు ఉన్న రైతుబంధును దశలవారీగా 16 వేలకు పెంచుతామన్నారు. రాష్ట్రంలోని ఏ పేద కుటుంబం ఆకలికి అలమటించకూడదని, రేషన్ బియ్యంపై ఉన్న పరిమితిని ఎత్తివేసి ప్రతి వ్యక్తికి ఆరు కిలోల బియ్యాన్ని అందజేయడం జరుగుతోందని, రేషన్ షాపుల ద్వారా సరఫరా అవుతున్న బియ్యం తినడానికి ఇబ్బందికరంగా ఉందని కొన్ని వర్గాలనుంచి వస్తున్న విజ్ఞప్తి మేరకు 'అన్నపూర్ణ' పథకం ద్వారా రేషన్ కార్డుపై అందరికీ సన్న బియ్యం సరఫరా చేస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇబ్బడి ముబ్బడిగా పెంచిన గ్యాస్ సిలిండర్ ధర ప్రస్తుతం వెయ్యి రూపాయలకు చేరుకుందని, పేద, మధ్యతరగతి కుటుంబాలను దృష్టిలో పెట్టుకొని అర్హులైన కుటుంబాలకు 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ను అందజేస్తామన్నారు. తెల్ల రేషన్ కార్డు కలిగిన 93 లక్షల కుటుంబాలకు 'కేసీఆర్ బీమా-ప్రతి ఇంటికి ధీమా' పథకం కింద 5లక్షల రూపాయల ఉచిత భీమా సౌకర్యం కల్పిస్తామన్నారు. అర్హులైన పేద కుటుంబాల మహిళలకు 'సౌభాగ్య లక్ష్మి' పథకం కింద నెలకు 3వేల రూపాయల జీవన భృతి అందజేస్తామన్నారు. సొంత ఇంటి జాగాలేని పేదలకు ఇండ్ల స్థలాలను సమకూరుస్తామన్నారు. 5లక్షల రూపాయలుగా ఉన్న ఆరోగ్యశ్రీ గరిష్ట పరిమితిని 'కెసిఆర్ ఆరోగ్య రక్ష' పేరుతో 15 లక్షలకు పెంచుతామన్నారు. అర్హులైన జర్నలిస్టులకు గ్యాస్ సిలిండర్, ఆరోగ్య రక్ష పథకాన్ని వర్తింపజేస్తామన్నారు. నిర్ణయం తీసుకుంటుందన్నారు.కరోనా మూలంగా దాదాపు రెండు సంవత్సరాలు పాలన కుంటుపడినా, నిధుల కొరత లేకుండా నియోజకవర్గంలో అభివృద్ధిని చేపట్టామన్నారు. ఈ ప్రాంతంలో రూ.500 కోట్లతో మెడికల్ కళాశాల, రూ.30 కోట్లతో ఐటీ పార్క్, ఇండస్ట్రియల్ పార్క్, రూ.26 కోట్లతో సీనియర్ సివిల్ జడ్జ్ కోర్టుల సముదాయం, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, దాదాపు ఆరు దశాబ్దాలుగా పెండింగ్ లో ఉన్న పెద్దంపేట, రాయదండి గ్రామ రైతులకు ఖుర్జ్ కమ్మి భూములకు పట్టాలు, యైటింక్లైన్ కాలనీ-పోతన కాలనీ మధ్య బ్రిడ్జి, కుందన పల్లి వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి, చౌరస్తాల సుందరీకరణ వంటి ఎన్నో అభివృద్ధి పనులను తన హయాంలో చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో దాదాపు 65 వేల కుటుంబాలు ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులుగా ఉన్నారని, వారంతా కెసిఆర్ రుణం తీర్చుకొని, హ్యాట్రిక్ ముఖ్యమంత్రిగా చేయడం కోసం నడుం బిగించాలని పిలుపునిచ్చారు. ప్రజలందరూ బీఆర్ఎస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించి, అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. విజయమ్మ పౌండేషన్ ద్వారా మహిళ సాధికారత కేంద్రాలను ఎర్పాటు చేసి ఉచితంగా కుట్టు మిషన్ లో శిక్షణ అందించామన్నారు. సిఎం కేసీఆర్ ఋణం తీర్చుకోవాలని ముచ్చటగా మూడవ సారి కేసీఆర్ ని సిఎం చేయాలనీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి ప్రజలందు ఆశీర్వాదం అందించాలన్నారు. ఈ కార్యక్రమం లో జడ్పీటీసీ అముల నారాయణ, సర్పంచ్ బాదరవేని స్వామి గుమ్ముల రవీందర్ ధర్మాజీ కృష్ణ నాయకులు గోపు అయులయ్య యాదవ్ తిరుపతి నాయక్ అర్కల తిరుపతి సంకటి సుధకార్ ఇసంపల్లి తిరుపతి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# " బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలకు అష్ట కష్టాలు"

- రానున్నది ఇందిరమ్మ రాజ్యం ప్రజలకు ఆరు గ్యారెంటీలు అండా దండ : కూనంనేని సాంబశివరావు
- గూడెంలో సిపిఐ కాంగ్రెస్ పవనాలు , సీపీఐ గెలుపు పక్కా



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్ 26 / అక్షరం న్యూస్ :** కాంగ్రెస్, టిడిపి, సిపిఎం, సిపిఐ ఎంఎల్, ప్రజాపంథా, టీజేఎస్ పార్టీలు బలపర్చిన కొత్తగూడెం ఎమ్మెల్యే అభ్యర్థి కూనంనేని సాంబశివరావు గెలుపే లక్ష్యంగా చేసుకొని ఎన్నికల ప్రచారంలో భాగంగా పాల్వంచ, చుంచుపల్లి విద్యానగర్, సారయ్య కాలనీ, బర్మ క్యాంప్ లలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రచారంలో భాగంగా సాంబశివరావు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలు అష్ట కష్టాలు పడ్డారన్నారు. రానున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలు ఉంటారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతాయని చెప్పారు. ప్రభుత్వం ఏర్పడ్డాక కొత్తగూడెం నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి 6 గ్యారంటీలు చేరేవరకు శ్రామిస్తానని ఆయన అన్నారు. నియోజకవర్గ ప్రజల సమస్యలపై అనునిత్యం పోరాటాలు సాగించే పార్టీ కమ్యూనిస్టు సిపిఐ అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, సిపిఐ నాయకులు వాసిరెడ్డి మురళి, వాసిరెడ్డి రమేష్, భాగం మహేశ్వరరావు, భాగం మాధవరావు, ఆంతోటి పాల్, సర్పంచ్ గోవింద్, ఎంపిటిసి విజయలక్ష్మి, రాంబాబు తదితరులు పాల్గొన్నార

## బీసీ బిడ్డను ఆశీర్వదించండి.

-పరకాల ప్రజలకు సేవ చెసుకంటా.
-భాజాపా అభ్యర్థి డా.కాళి ప్రసాద్



**హనుమకొండ/అత్మకూర్,నవంబర్ 26,అక్షరం న్యూస్:** ఆదివారం రోజున పరకాల భాజాపా అభ్యర్థి కాళీ ప్రసాదరావు ఇంటింటి ప్రచారంలో భాగంగా ఆత్మకూరు మండలంలోని అగ్రహంపాడ్, మల్కపేట గ్రామాల్లో గడప గడప తిరిగి ఓటర్లను కమలం పువ్వుకు ఓటు వేయాలని అభ్యర్థించారు.ఈ సందర్భంగా డాక్టర్ ఖాళి ప్రసాద్ మాట్లాడుతూ బహుజనులంతా రాజ్యాధికారం లక్ష్యంగా ప్రతి బీసీ బిడ్డ పనిచేయాలని పార్టీలకతీతంగా తనకు అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీ లకు ఓటు వేస్తే మరో ఐదు సంవత్సరాలు తెలంగాణ ప్రజలు గోస పడే దుస్థితి ఏర్పడుతుందని ఆవేదన వెలిబుచ్చారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు ఇర్సడ్ల సదానందం, ఆర్టిఐ జిల్లా కన్వీనర్ ఎదులాపురం శ్రవణ్ కుమార్, బీజెపి మండల ప్రధాన కార్యదర్శి ఉప్పుగల శ్రీకాంత్ రెడ్డి, అగ్రహంపాడ్ మాజీ సర్పంచ్ గుల్లపల్లి వెంకటేశ్వర్లు, మాజీ మండల అధ్యక్షులు మాకేటి మహేందర్, బీజేవైఎం మండల అధ్యక్షులు పోరెడ్డి ప్రదీప్ రెడ్డి ,బూతు అధ్యక్షులు బోరిగం వీరన్న, జిల్లెల్ల రజనీకాంత్, వన్నాల రమేష్, మామిడిపల్లి పోచయ్య,నాగులు వెంకటేష్, ఆవుల వెంకటేశ్వర్లు, ఆవుల సాంబయ్య రాంబాబు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అవినీతి, అక్రమాలు, అసమర్థ పాలనకు చరమగీతం పాడుదాం

- వరంగల్ తూర్పు అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్‌రావు
- అభివృద్దిలో పరుగులు పెడుతున్న బిజెపి కి ఓటేద్దాం



**వరంగల్ జిల్లా /తూర్పు నియోజకవర్గం /అక్షరం న్యూస్ :**డివిజన్ 34వ పద్మావతి ఫర్నిచర్స్, పల్లవి హాస్పిట్, స్పుత్నిక్ స్కూల్, శ్రీరామ టెంపుల్, గవర్నమెంట్ స్కూల్, ఖమ్మం బైపాస్ రోడ్ ప్రాంతాల్లో తూర్పు నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్ రావు విస్తృత ప్రచారం నిర్వహించాడు. ఈ సందర్బంగా ప్రదీప్ రావు మాట్లాడుతూ... రోజు రోజు కు బీజేపీ పార్టీ మరింత బలపడుతుందని, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు తూర్పు ప్రాంతంలో మనుగడ లేదని, ఒక కొత్త నాయకుడిని, బిజెపి పార్టీని, ప్రజలు కోరుకుంటున్నారని చెప్పాడు. 40 సంవత్సరాలు కాంగ్రెస్ పాలన, పది సంవత్సరాలు టిఆర్ఎస్ పాలన చూసి ప్రజలు విసుగు చెందారని, అవినీతి అక్రమాలు, అసమర్ధ పాలనకు తూర్పు ప్రజలు చరమగీతం పాడే రోజులు దగ్గరలోనే ఉన్నాయని ఈసారి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని, వరంగల్ అభివృద్ధిని కోరుకుందాం అని అన్నాడు. అవినీతి అక్రమ ఆస్తుల సంపాదించుకొని మళ్లీ ఓటర్లను మభ్యపెట్టి మద్యం డబ్బుతో ప్రజలను కొనాలని ఇద్దరు నాయకులు చూస్తున్నారని మీ ఓటుతో ఈసారి బుద్ధి చెప్పాలని, ఒకసారి నియోజకవర్గంలో బిజెపికి అవకాశం ఇవ్వాలని నరేంద్ర మోడీ సంక్షేమ పాలనను అవినీతి రహిత పాలన తీసుకు వద్దామని అన్నాడు. రాష్ట్ర ప్రభుత్వం నుండి ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలన్నింటిలో కేంద్రం వాటా ఉంటున్నదన్న విషయాన్ని గమనించాలని కోరాడు. బిజెపి గెలిస్తే సంక్షేమ పథకాలు కానీ, డబుల్ బెడ్ రూం ఇండ్లు అర్హులకు మాత్రమే అందే విదంగా చూస్తానన్నాడు. పైరవీలకు తావివ్వనని హామీ ఇచ్చాడు. ప్రతీ సామాన్యుడు తన వద్దకు ఇతరుల ప్రమేయం లేకుండా నిర్భయంగా వచ్చి తమ కష్టాలు, సమస్యలు చెప్పుకోవచ్చున్నాడు. తూర్పు నయోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చాడు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు, పెద్దసంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## ముస్లిం మైనార్టీ ఆత్మీయ సమ్మేళనానికి తరలిన హౌజుబుజుర్గు వాసులు



**హనుమకొండ/ఆత్మకూర్,నవంబర్ 26,అక్షరం న్యూస్:** పరకాల కాంగ్రెస్ అభ్యర్థి రేవూరి ప్రకాశ్ రెడ్డి గెలుపు కై ఆదివారం పరకాల పట్టణం లో జరిగిన ముస్లిం మైనార్టీ ఆత్మీయ సమ్మేళన సమావేశానికి మండలంలోని హౌజుబుజుర్గు గ్రామం నుండి అత్మకూర్ మండల ఎంపీపీ మార్క సుమలత రజనీకర్ గౌడ్, సీనియర్ జిల్లా మైనార్టీ నాయకులు షేక్ ఇమామ్ అద్వర్యంలో మైనార్టీలు 300 మంది తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు కాంగ్రెస్ జెండా ఊపి వాహనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మైనార్టీల పట్ల చిన్నచూపు చూశారని విమర్శించారు. ఎమ్మెల్యే గత పది సంవత్సరాల్లో మైనార్టీలకు ఎన్నో హామీలు ఇచ్చి వాటిని విస్మరించారని మండి పడ్డారు. మైనార్టీలు పూట గడపక తీవ్ర ఇబ్బందులు పడుతున్న ఏ ఒక్కరికి మైనార్టీ రుణాలు, మైనార్టీ బందు ఇవ్వని ధర్మారెడ్డి మైనార్టీల ఓట్లు అడిగే హక్కు లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మండ కుమార్ స్వామి, దామేర రాజు, ఖలీల్, గుమ్మడి ఇమాం, షేక్ సుబాన్ ,సదయ్య,జన్ను కుమార్, మొగిలి, నవీర్, బొబ్బిలి, సారయ్య, యువ నాయకులు సయ్యద్ భస్కీర్ ,మౌలానా , సైదోలి,ఖైమా, యూత్ కమిటీ అధ్యక్షుడు సయ్యద్ షరీఫ్ ,సద్దాం, హుస్సేన్, కరీం, మహ్మద్, చిన్న వలి, అబ్దుల్ నబీ, ఎస్డి కరీం, యాకూబ్,అటో కరిం,పాల్గొన్నారు.

## ఎన్‌టిపిసి ఉద్యోగుల పెండింగ్ సమస్యల పరిష్కారానికి హామీ

**- ఎన్ బి సి కమిటీ సభ్యుడు బాబర్**

**జ్యోతి నగర్ నవంబర్ 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:**

ఎన్‌టిపిసి ఉద్యోగులు ఎదుర్కొంటున్న ప్రధాన డిమాండ్ల పరిష్కారం కోసం త్వరలోనే సబ్ కమిటీ ఏర్పాటు చేసి పరిష్కరించేందుకు యాజమాన్యం హామీ ఇచ్చిందని ఐ ఎన్ టి యు సి జాతీయ నాయకుడు ఎన్ బి సి. కమిటీ సభ్యుడు బాబర్ సలీం పాషా తెలిపారు, ఆదివారం గుజరాత్ రాష్ట్రంలో జరిగిన ఎన్టిపిసి ఉద్యోగుల ఎన్ బి సి సమావేశం లో ప్రధాన డిమాండ్లపై చర్చించినట్లు బాబర్ సలీం పాషా స్థానిక తెలిపారు, ఎన్టిపిసి ఉద్యోగులు గత కొంతకాలంగా ఎదుర్కొంటున్న ప్రమోషన్ పాలసీ, పలు లోకేషన్లో కార్మికులు తగ్గిపోవడంతో పెరుగుతున్న పని భారం తదితర 50 డిమాండ్లపై త్వరలోనే కమిటీ ఏర్పాటు చేసి పరిష్కరిస్తామని ఎన్టిపిసి హెచ్ఆర్ డైరెక్టర్ ఎన్ బి సి కమిటీ సభ్యులకు హామీ ఇచ్చినట్లు తెలిపారు, ఈ సమావేశంలో దేశవ్యాప్తంగా గల ఎన్టిపిసి ప్రాజెక్టుల గుర్తింపు కార్మిక సంఘాల నాయకులు, రామగుండం ఎన్టిపిసి గుర్తింపు సంఘం నాయకులు వెంకటస్వామి కందుల స్వామి హెచ్ఆర్ ఏజీఎం బీజయ్ కుమార్ సిక్ ధర్ తో పాటు పలువురు పాల్గొన్నారు,

## పవర్ హౌస్ గడ్డ వద్ద వాహన తనిఖీలో 50 లక్షలు పట్టివేత

**జ్యోతి నగర్ నవంబర్ 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:**

ఎన్టిపిసి నుండి రామగుండం అనుమతి లేకుండా తరలిస్తున్న 50 లక్షల రూపాయల ను ఎన్నికల ఫ్లైయింగ్ స్క్వాడ్ ఆధ్వర్యంలో పట్టుకొని సీజ్ చేసినట్లు నవీన్ కుమార్ తెలిపారు. తెలిపారు. ఆదివారం సాయంత్రం రామగుండం బి పవర్ హౌస్ క్రాసింగ్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ఎన్టిపిసి కృష్ణా నగర్ కాలనీ నుండి రామగుండం కార్ లో తరలిస్తున్న 50 లక్షల రూపాయలు స్వాధీనం చేసుకున్నామని అన్నారు. పట్టుబడిన డబ్బు ఎల్ ఆర్ బిల్డర్ కంపెనీకి చెందిందన లోకేష్ రెడ్డి కి సంబంధించింది అని అన్నారు. ఆదివారం బ్యాంకులు సెలవు కావడంతో పేమెంట్ ఇవ్వడం కోసం రామగుండం తీసుకు వెళుతున్నట్లు లోకేష్ రెడ్డి వివరించారు. పట్టుబడిన 50 లక్షల రూపాయలను జిల్లా ఎన్నికల అధికారికి అందజేస్తున్నట్లు ఎఫ్ ఎస్ టీం అధికారి నవీన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రామగుండం సీఐ చంద్రశేఖర్ గౌడ్ ఎస్సై వెంకటేష్ లు పాల్గొన్నారు.

# క్రిస్టియన్ల సంక్షేమానికి కెసిఆర్ కృషి



**- కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించండి.**

**- రామగుండం ఎమ్మెల్యే బీ.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్.**

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/నవంబర్ 26/అక్షరం న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలోని క్రిస్టియన్ల సంక్షేమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారని రామగుండం ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధి కొరుకంటి చందర్ అన్నారు. ఆదివారం గోదావరిఖని పట్టణం మార్కండే కాలనీలోని బృందావన్ గార్డెన్స్ లో నిర్వహించి క్రిస్టియన్ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.. రాష్ట్ర ముఖ్యమంత్రి ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ రాష్ట్రంలోని అన్ని కులాలను అన్ని మతాలను సమానంగా చూస్తున్నరని వారికి తగిన గౌరవాన్ని ప్రోత్సాహాన్ని అందిస్తున్నారని అన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమ ప్రతి ముఖంలో ఆనందం నింపుతున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్దన్నారు. రామగుండం నియోజకవర్గం లోని 1 కోటి రూపాయలతో క్రిస్టియన్ భవన నిర్మాణం చెస్తామని అన్నారు. పాస్టర్లకు గౌరవ వేతనం కోసం అసెంబ్లీలో మాట్లాడి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. పేద క్రిస్టియన్ కుటుంబాలకు మైనారిటీ లోన్స్ ప్రభుత్వం అందిస్తుందన్నారు. గ్రేవ్ యాడ్ నిర్మాణం కోసం కృషి చేస్తామని క్రిస్టియన్ ల అంతిమ యాత్రల కోసం పరదేశి వాహనాన్ని ఎర్పాటు చేసామని చెప్పారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల ఇంచార్జ్ నారదాసు లక్ష్మన్ రావు క్రిస్టియన్ మైనారిటీ సంఘాల నాయకులు ప్రకాష్ జిమ్మీ బాబు దివాకర్ లాజరస్ దయానంద్ గాంధీ పాల్గొన్నారు.

# తెలంగాణకు మంచిచేసింది సిఎం కేసీఆర్...

**- మానవీయ కోణంలో ఆలోచన చేసే మనసున్న మారాజు సీఎం కేసీఆర్.**

**- కాంగ్రెస్‌ను నమ్మితే అరిగోస తప్పదు.**

**- నా ఆడబిడ్డల ఆరోగ్య రక్షణ కోసం మెడికల్ కళాశాలను ప్రారంభింపజేశా.**

**- ఆరు నెలలకు ఒకసారైనా మహిళలు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి.**

**- ఎన్నికల్లో ఆదరించండి కార్ గుర్తుకు ఓటు వేసి గెలిపించండి.**

**- రామగుండం ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్.**




**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/నవంబర్ 26/అక్షరం న్యూస్:** తెలంగాణ కు మంచి చేసింది సిఎం కేసీఆర్ మానవీయ కోణంలో ఆలోచన చేసే మనసున్న మారాజు సీఎం కేసీఆర్ ని రామగుండం శాసనసభ్యులు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. అదివారం 28 వ డివిజన్ హనుమాన్ నగర్లో ప్రజా అంకిత యాత్రలో భాగంగా నిర్వహించిన ఎన్నికల ప్రచారం లో రామగుండం ఎమ్మెల్యే బీ.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ తో పాటు నాయకులు కౌశిక హరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... కాంగ్రెస్ ను నమ్మితే అరిగొస పడుతామని అన్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే వచ్చి దొంగ మాటాలు చెప్పి ప్రజలను మొసం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రయత్నాలు చేస్తున్నరని వారి మాటాలు నమ్మవద్దన్నారు. ఈ ప్రాంత ప్రజల ప్రాణాలకు రక్షణగా నిలువాలని మీ రుణం తీర్చుకోవడానికి మెడికల్ కళాశాల ఎర్పాటు చేయుంచానని అన్నారు. జిల్లా కెంద్రాల్లో మెడికల్ కళాశాలలు ప్రభుత్వం మాంజూరు చేసిన సందర్భంలో సిఎం కేసీఆర్ ని ఓప్పించి మెప్పించి మెడికల్ కళాశాలను 500 కోట్ల తో ప్రారంభించి కార్పోరేట్ వైద్యం పెద కుటుంభాలకు అందుబాటులోకి తెచ్చామన్నారు. నా ఆడబిడ్డలంతా ఆరోగ్యాల పట్ల శ్రద్ద వహించాలన్నారు. 6నెలలకోసారి మహిళలు వైద్య పరిక్షలు చేయుంచుకోవాలనీ మెడికల్ కళాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య మహిళ పేరిట పథకం తీసుకువచ్చిందన్నారు. రామగుండం లో జరిగిన అభివృద్ధి చూసి బీ.ఆర్.ఎస్ పార్టీ కి వస్తున్న అదరణ చ్చూసి ఓర్వలేని కాంగ్రెస్ పార్టీ దుర్మార్గమైన ప్రచారాలు చేస్తుందన్నారు. తెలంగాణ భవితకు భరోసా గా సబ్బండ వర్గాలు లబ్ధి చేకూరేలా టిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ రూపోందిచారని ప్రజా ఆమోదయోగ్యమైన మేనిఫెస్టోలో ప్రకటించిన దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజహిత మ్యానిఫెస్టో రూపొందించారని రైతు బంధు ఎకరాకు ఏడాదికి రూ.16,000, తెల్ల కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి కెసిఆర్ బీమా ప్రతి ఇంటికి ధీమా పథకం, ఒక కుటుంబానికి 4000 రూపాయలు భీమా చెల్లించి ఐదు లక్షల రూపాయల బీమా సౌకర్యం కల్పన, తెలంగాణ అన్నపూర్ణ పథకం ద్వారా ప్రతి రేషన్ కార్డు దారునికి సన్న బియ్యం పంపిణీ, ఆసరా పింఛన్లు రూ.5 వేలకు పెంపు, వికలాంగుల పింఛన్ 6 వేలకు పెంపు,సౌభాగ్య లక్ష్మీ పథకం అర్హులైన ప్రతి మహిళకు నెలకు రూ.3 వేలు అర్హులైన లబ్ధిదారులకు రూ. 400 రూపాయలకే సిలిండర్ ఆరోగ్యశ్రీ పరిమితి 15 లక్షలకు పెంపు చేయడం జరిగిందన్నారు. ప్రజలందరు మళ్లీ తమకు మద్దతూగా నిలువాలనీ కారు గుర్తు కు ఓటు వేసిగెలిపించాలన్నారు. ఈ కార్యక్రమం లో కార్పోరేటర్ ఇంజపురి పులిందర్ నాయకులు మైస రాజేష్ మండ రమేష్ గౌడ్ బొల్లేన శ్రీధర్ నిట్టూరి రాజు యాసర్ల తిమ్మెతి బుషేంద్రం మునవర్ గఫార్ సతీష్ ప్రసాద్ రవి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి

- రాష్ట్ర సాధారణ ప్రత్యేక ఎన్నికల పరిశీలకులు అజయ్ వి. నాయక్
- ప్రతి ఓటరుకు ఓటరు సమాచార స్లిప్పులు అందించాలి
- క్రిటికల్, వల్నరబుల్ పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ పై ప్రత్యేక శ్రద్ధ
- ఎన్నికల విధులలో కేంద్ర బలగాలను సంపూర్ణంగా వినియోగించుకోవాలి
- ఎన్నికల నిర్వహణపై ఎన్నికల పరిశీలకులు,సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన సాధారణ ప్రత్యేక ఎన్నికల పరిశీలకులు అజయ్ వి. నాయక్




**పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ -26 అక్షరం న్యూస్:** ఎన్నికల విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర సాధారణ ప్రత్యేక ఎన్నికల పరిశీలకులు అజయ్ వి. నాయక్ సంబంధిత అధికారులకు సూచించారు. ఆదివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రాష్ట్ర సాధారణ ప్రత్యేక ఎన్నికల పరిశీలకులు అజయ్ వి. నాయక్ రాష్ట్ర పోలీస్ ప్రత్యేక ఎన్నికల పరిశీలకులు దీపక్ మిశ్రా, కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్, రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి, ఎన్నికల సాధారణ పరిశీలకులు రాజేష్ సింగ్ రానా, సి.ఎస్. శ్రీధర, పోలీస్ పరిశీలకులు కె. కిషోర్, ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ లు ఆశిష్ యాదవ్, సునీల్ శ్రీవాత్సవ్ లతో కలిసి సంబంధిత అధికారులతో ఎన్నికల నిర్వహణపై సమావేశం నిర్వహించారు.

ఎన్నికల నిర్వహణకు సంబంధించి పెద్దపెల్లి జిల్లాలో చేస్తున్న ఏర్పాట్లను కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ , రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. లిరాష్ట్ర ఎన్నికల సాధారణ పరిశీలకులు అజయ్ వి. నాయక్ మాట్లాడుతూ,లి ప్రతి ఓటరుకు ఓటరు సమాచార స్లిప్పు అందే విధంగా ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికల సమయంలో నిర్వహించే తనిఖీలలో ప్రజల నుంచి డబ్బు, బంగారం వంటివి జప్తు చేసే సమయంలో నిబంధనలను తప్పకుండా పాటించాలని, అనవసరంగా సాధారణ ప్రజలను ఇబ్బందులకు గురి చేయవద్దని ఆయన సూచించారు. పోలింగ్ పకడ్బందీగా జరిగేందుకు అవసరమైన ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలని, క్రిటికల్ , వల్నరబుల్ పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని,పోలింగ్ రోజు సకాలంలో నివేదికలు అందించాలని, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను వెబ్ కాస్టింగ్ ద్వారా పరిశీలించాలని అధికారులకు సూచించారు. లిరాష్ట్ర పోలీస్ ప్రత్యేక ఎన్నికల పరిశీలకులు దీపక్ మిశ్రా మాట్లాడుతూ,లి ఎన్నికల విధులలో కేంద్ర బలగాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని, వారికి అవసరమైన వసతులు కల్పించాలని అన్నారు.జిల్లా వ్యాప్తంగా పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు ముందస్తుగానే పూర్తి చేసుకోవాలని, పోలింగ్ సమయంలో అప్రమత్తంగా ఉండాలని, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఎక్కడ ప్రజలు భయభ్రాంతులకు గురికాకుండా, హింసాత్మక ఘటనలు జరగకుండా జాగ్రత్త వహించాలని, పటిష్ట బందోబస్తు కల్పించాలని అన్నారు.ఎన్నికలు ప్రక్రియ పూర్తయ్యే వరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని, క్షేత్రస్థాయిలో పని చేసే ఫ్లైయింగ్ స్క్వాడ్, ఇతర బృందాల వాహనాలకు కెమెరాలు ఏర్పాటు చేయాలని, ఎన్నికల విధులను నిష్పక్షపాతంగా ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను పాటిస్తూ నిర్వహించాలని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిసిపి ఎం.చేతన, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రామగుండం రిటర్నింగ్ అధికారి జే. అరుణ శ్రీ, అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్, రిటర్నింగ్ అధికారులు మధుమోహన్, వి. హనుమా నాయక్, జెడ్పీ సి. ఈ. ఓ. శ్రీనివాస్, డి.పి.ఓ. చంద్రమౌళి, ఎక్సైజ్ సూపరింటెండెంట్, డి.సి.ఓ. శ్రీమాల, కలెక్టరేట్ ఏ.ఓ. శ్రీనివాస్, డి.టి. ప్రవీణ్, పోలీస్ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వ్యాపారుల జీవితాల్లో భరోసాను కల్పిస్తాం...

-హోల్ సేల్ మార్కెట్ వ్యాపారస్తులకు, సంతలో మౌలిక సదుపాయాలు ఇప్పిస్తాం ...

- బీఎస్పీ కొత్తగూడెం నియోజకవర్గ అభ్యర్థి కామేష్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/నవంబర్ 26/అక్షరం న్యూస్ :** కొత్తగూడెం నియోజకవర్గం లో ఏ పార్టీ అధికారంలో వచ్చినా,ఏ ఎమ్మెల్యే ఉన్నా వ్యాపారస్తుల జీవితాలకు భరోసా కల్పించలేకపోతున్నారని బీఎస్పీ కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి యెర్రా కామేష్ అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఆయన వారాంతపు సంత ప్రాంతంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ అదివారం తెల్లవారుజామునే చిన్నాచితక వ్యాపారులు కొత్తగూడెంలోని సంత ప్రాంతానికి చేరుకునే వారిని అన్నారు.సుదూర ప్రాంతాల నుంచి వచ్చి వ్యాపారాలు చేసుకుందామనుకునే వారి పట్ల ప్రభుత్వం కర్కశంగా వ్యవహరించిందని ఆరోపించారు. గతంలో హోల్ సేల్ కూరగాయల వ్యాపారం నిర్వహించే వారి కోసం సెవెన్ హిల్స్ ప్రాంతాన్ని కేటాయించాలని గుర్తు చేశారు. కరోనాను సాకుగా చూపించి హోల్ సేల్ వ్యాపారులను సొంత ప్రాంతానికి తరలించాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటు హోల్ సేల్ కూరగాయల వ్యాపారస్తులకు,అటు వారాంతపు సంత నిర్వహించుకునే చిరు వ్యాపారులకు ఎలాంటి సౌకర్యాలు కల్పించకుండా వారి జీవితాలతో ఆడుకున్నారని, ఆడుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.అన్ని వర్గాల వ్యాపారస్తులకు అండదండగా ఉండేందుకు బీఎస్పీ ముందుంటుందని హామీ ఇచ్చారు.వ్యాపారస్తులను ఏటీఎంల చూస్తూ వేళాపాల లేకుండా చందాలు వసూలు చేసే వారి ఆటలికసాగవని చెప్పారు.రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తనను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే కూరగాయల హోల్ సేల్ వ్యాపారులకు, వారాంతపు సంత నిర్వహించుకునే చిరు వ్యాపారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.ప్రతి ఒక్కరూ తమ అమూల్యమైన ఓటును ఏనుగు గుర్తుపై వేసి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో సాయి, జిల్లా సలహాదారు గంధం మల్లికార్జున్ రావు ,లింగేష్, చేరికల కమిటీ ఛైర్మన్ గుడివాడ రాజేందర్, పోలే కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్, బిజెపి, ఈసిలు ఒక్కటే..

- కేసీఆర్‌కు దమ్ముంటే ఓయూలో ఓట్లు అడగాలని సవాల్ విసిరిన నారాయణ...
- లిక్కర్ స్కామ్ లో కవితను తప్పించేందుకు బీజేపీతో కేసీఆర్ చేతులు కలిపారు....
- కేసీఆర్ దీక్ష సమయంలోని హెల్త్ ప్రొఫైల్ ను బయట పెట్టిన నారాయణ...
- తెలంగాణ ఉద్యమంలో సిపిఐ గణనీయ పాత్ర...
- మంత్రివర్గంలో తెలంగాణ ద్రోహులు, సమైక్యాంధ్ర కోసం పోరాడిన నాయకులకు కేసీఆర్ క్యాబినెట్ లో చోటు...
- ఉద్యమానికి ఉస్మానియా పట్టు కొమ్మ ,అబద్ధాల ఖోరు కెసిఆర్ ఖబర్దార్.




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /కొత్తగూడెం/ నవంబర్.26/అక్షరం న్యూస్ :** బిఆర్ఎస్, బిజెపి, ఈసి లు ఒక్కటేనని సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కే నారాయణ పాత్రికేయుల సమావేశంలో ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఆదివారం కొత్తగూడెం పట్టణంలోని శేషగిరి భవన్ నందు సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కే.నారాయణ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు తెలంగాణ ఉద్యమంలో కెసిఆర్ ఖమ్మం జిల్లాలో చేసిన ఆమరణ నిరాహార దీక్ష కు మద్దతు పలికింది సిపిఐ. నాటి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఈ ఉద్యమాన్ని తన బుజ స్కందాలకు ఎత్తుకొని కేసీఆర్ దీక్షను విజయవంతం చేసిన వ్యక్తి. ఆమరణ దీక్షలో ఉన్న కల్వకుంట్ల చంద్రశేఖర రావు కు ప్రాణహాని ఉన్నదని పసిగట్టి నాటి ప్రభుత్వ అధికారులతో సంప్రదింపులు జరిపి ఆయన ఆరోగ్యం కొరకు విలువైన వైద్యం అందించుటకు ప్రత్యేక వైద్య బృందాన్ని ఏర్పాటు చేశారు. నాటి ఆయన ఆరోగ్య పరిస్థితులను అనుక్షణం పర్యవేక్షించారని , కేసీఆర్ ఆమరణ దీక్ష సమయంలోని హెల్త్ ప్రొఫైల్ ను నారాయణ బయటపెట్టారు. నేను చావు అంచున వెళ్లి వచ్చానని చెప్పుకోవడం హాస్యాస్పదమని ,ఈ విషయాన్ని కేసీఆర్ పదేపదే ఎన్నికల సమయంలో చెప్పుకోవడం తగదని హితవుపలికారు. ఉద్యమం ఉవ్వెత్తున ఎగుస్తున్న సమయంలో కమ్యూనిస్టు పార్టీగా మా పాత్ర మేం పోషించామని, దేశ ఆర్థిక సామాజిక వ్యవస్థలను భ్రష్టు పట్టిస్తున్న బిజెపి పార్టీతో బిఆర్ఎస్ అంట కాగడం రాష్ట్ర ప్రజలను ఆలోచింప చేస్తున్న విషయం. లిక్కర్ స్కామ్ లో కవితను తప్పించేందుకు బీజేపీతో కేసీఆర్ చేతులు కలిపారని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి సంఘాలు నాయకులు చేసిన పోరాటాలు గణనీయమైనవి అన్నారు. కేసీఆర్ కు దమ్ముంటే ఓయూలో ఓట్లు అడగాలని సవాల్ విసిరారు. పోరాటాలతో సాధించిన తెలంగాణ నేడు బిజెపి నాయకులకు గులాం గిరి చేస్తుందన్నారు. బిఆర్ఎస్ పది సంవత్సరాల పరిపాలనలో నిరుద్యోగులను మోసం చేస్తూనే వస్తుందని, ఉద్యోగాలు లేవు నియామక పరీక్షలు వాయిదాలు పేపర్ లీకేజీ లు కోర్టు కేసులు లతో సాగుతూనే వస్తుందని, ధనికరాష్ట్రమైన తెలంగాణ నేడు అప్పుల ఊబిలో మునిగిపోయిందని మండిపడ్డారు. రైతుబంధు ,దళిత బంధు గృహలక్ష్మి బీసీ బందు లాంటి ప్రభుత్వ స్కీములు ప్రజలకు అందాలంటే ప్రాతినిధ్యం వహించే ప్రజా ప్రతినిధులకు ముడుపులు ముట్టాల్సిందే అన్నారు. నాటి తెలంగాణ ఉద్యమ ద్రోహులైన కొంతమంది నాయకులకు నేడు మంత్రివర్గంలో చోటివ్వడం శోచనీయం. తెలంగాణ వద్దు అని లోపాయి కార ఒప్పందాలు చేసుకున్న ఆ నాయకులు నేటి తెలంగాణ ప్రభుత్వంలో కీలక పాత్ర పోషించడం పట్ల ప్రజలు అసహనంతో ఉన్నారన్నారు. బిఆర్ఎస్ ను వదిలి కాంగ్రెస్ చెంత చేరిన నాయకులపై నేడు జరుగు ఐటి దాడులు జరగడం వెనుక బిఆర్ఎస్ అధినేతదే పాత్ర అని ప్రజలకు తెలుసన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పోటీ చేస్తున్న బిఆర్ఎస్ అభ్యర్థులకు డబ్బు మూటలు పంపిస్తున్నారని అన్నారు. ఈ ఎన్నికల సమయంలో రైతుబంధు లాంటి ప్రభుత్వ స్కీములు అమలు చేయడం పై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. వీరికి ఎన్నికల కమిషన్ వత్తాసు పలుకుతోందని ఈసీ పై విరుచుకుపడ్డారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధిపై సవతి తల్లి ప్రేమను చూపిస్తుందన్నారు. నోటి మాటలకే అమృతం. అభివృద్ధి పనులకు ఆమడ దూరం గా బిజెపి అగ్రనాయకత్వం వ్యవహరిస్తుందన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలో పోటీ చేస్తున్న టిఆర్ఎస్ ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థులపై ఘాటు విమర్శలు చేశారు. బిఆర్ఎస్, బిజెపి పార్టీలు అస్తమిస్తున్న సూర్యుడి లాంటివి అన్నారు. ఈనెల 30వ తేదీన జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మిత్ర పక్షాలు బలపరిచిన సిపిఐ అభ్యర్థి సాంబశివరావు కంకి కొడవలి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఈ సమావేశంలో కోరారు.

## బిఆర్ఎస్ పార్టీ మాటల నమ్మి మోసపోకండి

- ప్రభుత్వం చేసిన వాగ్దానం ఒకటి అమలు కాలేదు
-చేతగాని బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని తరిమేయండి
-అధికారంలోకి రాగానే నియోజకవర్గంలో మెడికల్ కాలేజ్ ఏర్పాటు
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబు



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) నవంబర్ 25 అక్షరం న్యూస్:** బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన వాగ్దానాలు ఒకటి నెరవేరలేదు చేతగాని బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని తరిమేసి చేయి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించుకో వాలని ఏఐసీసీ సెక్రెటరీ ఎమ్మెల్యే శ్రీధర్ బాబు అన్నారు. ఆదివారం రామగిరి మండలములోని రత్నాపూర్, నాగేపల్లి,నవాబుపేట, బేగంపేట గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించి గ్రామలలో కార్నర్ సమావేశములో పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోని వివరించారు. అధికారంలోకి రాగానే నియోజకవర్గంలో మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేస్తామన్నారు.చేతగాని బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన వాగ్దానాల ను అమలు చేయలేదు,తరుగు పేరిట రైతులను మోసం చేశారు.తాము గెలిచిన వెంటనే రెండు లక్షల రుణమాఫీ చేస్తాఓ,కాంగ్రెస్ ఆరు గ్యారంటీల తో పేదవారికి అండగా ఉంటామని శ్రీధర్ బాబు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ పార్టీనే అని రాష్ట్ర ఆడపడుచులు పడుతున్న బాధలను చూసి కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ ప్రకటించిన 6 గ్యారెంటీ పథకాలను ఇంటింటికి చేరవేస్తామని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఉచితంగా 200 యూనిట్ల విద్యుత్, ఆడపిల్ల పెళ్లికి లక్ష రూపాయల నగదు తో పాటు తులం బంగారం, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, మహాలక్ష్మి పథకం ద్వారా అర్హులైన ప్రతి మహిళకు నెలకు 2500 రూపాయలు నగదు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందించనున్నట్లు ఆయన తెలిపారు. కొంతమంది టీఆర్ఎస్ నాయకులు రాజకీయ లబ్ధి కోసం బహుజన వాదం పేరిట పగటి వేషాలు వేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ అందరి పార్టీ అని, దీనిలో ప్రతి ఒక్కరికి స్వేచ్ఛ గౌరవం ఉంటుందన్నారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని ఆయన వివరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజాస్వామిక తెలంగాణ ఏర్పాడుతుందన్నారు. దాదాపు 15 సంవత్సరాలు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరించి, కుటుంబ సంక్షేమానికి పాల్పడిందని అనే హెద్దేవ చేశారు. బీఆర్ఎస్ పార్టీలోని అవినీతి అక్రమాలను సహించలేకనే తెలంగాణ ఉద్యమకారులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని ఆయన స్పష్టం చేశారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.



# ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి



- ఆర్కేపీలో భారీఎత్తున టాస్క్ ఫోర్స్ తో ఫ్లాగ్ మార్చ్
- మందమర్రి సీఐ మహేందర్ రెడ్డి ప్రసంగం

**మంచిర్యాల బ్యూరో/రామకృష్ణాపూర్,నవంబరు26, (అక్షరం న్యూస్) :** ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికలలో ఓటు హక్కు కలిగిన ప్రజలందరూ కూడా తప్పకుండా వాళ్ల యొక్క ఓటును సద్వినియోగం చేసుకోవాలని మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జి.మహేందర్ రెడ్డి తెలిపారు.ఆ క్రమంలో చూస్తే..రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి ఉత్తర్వుల మేరకు మంచిర్యాల జిల్లా డిసిపి రామ్ నాథ్ కెకన్ ఆదేశాలు మేరకు బెల్లంపల్లి సబ్ డివిజన్ ఏసిపి పి.సదయ్య ఆధ్వర్యంలో ఆదివారం రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో భారీ ఎత్తున పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎలక్షన్స్ సందర్భంగా ప్రజలందరూ తమ ఓటు హక్కుని నిర్భయంగా సద్వినియోగం చేసుకోవాలని మందమర్రి సీఐ మహేందర్ రెడ్డి తెలిపారు.ఆ నేపథ్యంలోనే పట్టణంలోని ఆర్కే-4గడ్డ,అబ్రహంనగర్,అంబేద్కర్ నగర్,రాజీవ్ చౌక్,భగత్సింగ్ నగర్,గంగా కాలనీ,షిర్కే క్వార్టర్స్,సూపర్ బజార్ ప్రాంతాల మీదుగా జార?ండ్ ప్రత్యేక టాస్క్ ఫోర్స్ తో కలిసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.ఆ సందర్భంగా మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ.. ప్రజలందరూ తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని ఆయన కోరారు.ఎన్నికల ప్రక్రియ ముగిసేంతవరకు పోలీసుల యొక్క నియమ నిబంధన సూచనలు పాటిస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ప్రతి ఒక్కరు, తమ ఓటు హక్కును వినియోగించుకుని,పోలీసులకు సహకరించాలని తెలిపారు.ఆ కార్యక్రమంలో రామకృష్ణాపూర్ ఎస్సై రాజశేఖర్,తాన్వాజీ,మందమర్రి ఎస్సై చంద్రకుమార్,హరిశేఖర్ తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పది సంవత్సరాలు పరిపాలించి ఒక పరిశ్రమ తీసుకురాలేదు



- ప్రతిపక్ష నాయకులకు ప్రజల మీద ప్రేమ లేదు పదవి మీద ప్రేమ
- ఆగం కావొద్దు ఆలోచించి ఓటు వేయండి
-మార్పు కోసం కదిలి వస్తున్న కమలం పువ్వు గుర్తుకు ఓటెయ్యండి
-ఆశీర్వదించండి అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తా
- బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డి

**రామగిరి (పెద్దపల్లి జిల్లా) నవంబర్ 25 అక్షరం న్యూస్:** పది సంవత్సరాలుగా పరిపాలిస్తున్న నాయకులు గానీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గానీ మంథని నియోజక వర్గానికి ఒక పరిశ్రమ తీసుకురాలేదు మంథని నియోజకవర్గ మార్పుకై కదిలివస్తున్న కమలం పువ్వు గుర్తుకు ఓటెయ్యాలని బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డి కోరారు. రామగిరి మండలం లోని పన్నూర్, నాగేపల్లి,లద్నాపూర్ ఆదివారం పేట, కల్వచర్ల గ్రామాలలో ఆయన రాజకీయ ప్రచార నిర్వహించగా, అడుగడుగున ప్రజలు బ్రహ్మరథం పట్టారు. రాజకీయ ప్రచారానికి ముందు ప్రతి గ్రామంలో ఆయనను ఘనంగా శాలువతో సన్మానించి సత్కరించారు. మహిళా నాయకురాలు హారతులు ఇస్తూ పూల వర్షం కురిపించారు. రాజకీయ ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ మంథని నియోజకవర్గంలో మార్పుకై పరితపిస్తున్నానని, ఇక్కడి యువతకు ఉపాధి అందించడమే లక్ష్యంగా ఉన్నత ఉద్యోగం వదిలి రాజకీయంలోకి వచ్చానని ఆయన పేర్కొన్నారు. మంథని నియోజకవర్గం లోని ప్రతి గ్రామంలో పెండింగ్ ఉన్న పనులన్నీ పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. సింగరేణి భూనిర్వాసితుల సమస్యలకు శాశ్వతంగా పరిష్కారం చూపిస్తానని ఆయన పేర్కొన్నారు. గత పాలకులు పూర్తిగా పరిపాలనను విస్మరించారని, ప్రజలకు అందుబాటులో ఉందని నాయకుడు కావాలా? పదవి లేకుండా నిత్యం అందుబాటులో ఉండే సేవకుడు కావాలా... ఆలోచించి అవగాహనతో కమలం పువ్వు గుర్తుకు ఓటెయ్యాలని ఆయన కోరారు. అధికారంలోకి వచ్చాక కేంద్ర ప్రభుత్వం సహాయంతో మంథని నియోజకవర్గంలో కచ్చితంగా పరిశ్రమల నెలకొల్పి ఈ నియోజకవర్గ రూపురేఖలు మార్చేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ఈ రాష్ట్ర ప్రభుత్వం కాపీ కొట్టి సొంత పథకంలో చూపించడం ఎంతవరకు సమంజసమని తీవ్రంగా విమర్శించారు. రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తే బీసీ వ్యక్తి ముఖ్యమంత్రి అవుతాడని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఆశీర్వదించి అసెంబ్లీకి పంపాలని ఆయన కోరారు.



# నేడు మంచిర్యాలలో అమిత్ షా పర్యటన..

**- భాజపా అగ్రనాయకులు,కేంద్ర మంత్రి జిల్లాకు రావడం శుభ పరిణామం**
**- మంత్రి రోడ్ షో ప్రోగ్రాంను అందరూ విజయవంతం చేయాలి**
**- బిజెపి మంచిర్యాల అభ్యర్థి వెరబెల్లి రఘునాథ్**



**మంచిర్యాలబ్యూరో,నవంబరు26, (అక్షరం న్యూస్) :** భారతీయ జనతా పార్టీ -బిజెపి అగ్రనాయకులు కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా సోమవారం మంచిర్యాలలో పర్యటిస్తున్నారు.ఆ క్రమంలో చూస్తే..జిల్లా కేంద్రంలోని మంచిర్యాల పట్టణంలో ఆదివారం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల సమావేశం నిర్వహించారు.ఆ సందర్భంగా బిజెపి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు-మంచిర్యాల అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి వెరబెల్లి రఘునాథ్ మాట్లాడుతూ..కేంద్రమంత్రి అమిత్ షా పర్యటనకు సంభందించిన పూర్తి వివరాలను ఆయన ప్రకటించారు.అయితే బిజెపి అగ్ర నాయకులు ఆ పార్టీ సీనియర్ నాయకులు కేంద్ర హెూం శాఖ మంత్రి కాబడిన అమిత్ షా మంచిర్యాలలో అడుగుపెట్టడం చరిత్రలోనే ఒక రికార్డుగా ఉంటుందని తెలిపారు.ఎందుకంటే ఇప్పటివరకు కేంద్రంలో అధికార పార్టీ ఉన్న ఏ ఒక్క పార్టీకి సంబంధించిన ఆ పార్టీల అగ్ర నాయకులు కానీ కేంద్ర మంత్రులు కానీ కేంద్ర హెూంశాఖ మంత్రి కూడా ఇప్పటివరకు మంచిర్యాలలొ ఎవరు అడుగు పెట్టలేదని ఇక్కడి సింగరేణి ప్రాంతానికి రాలేదని తెలిపారు.కాగా ప్రస్తుత కేంద్ర హెూం శాఖ మంత్రి మంచిర్యాలలో పర్యటిస్తుండటం శుభ పరిణామమని చాలా గర్వంగా చెప్పుకోవచ్చని పేర్కొన్నారు.దాంతో మంచిర్యాల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.అలాగే గత15 రోజుల నుంచి ఎన్నికల ప్రచార జోరు అన్ని రాజకీయ పార్టీల నాయకులు ఎక్కువగా చేస్తున్నట్లు తెలిపారు.ఇటీవల కాలంలో మంచిర్యాలకు వచ్చిన సీఎం కేసీఆర్ సభలో ఆయన మాట్లాడిన విధానాలపై తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేశారు.ఎన్నికల సమయంలో కెసిఆర్ జిల్లాకు చేరుకొని ప్రజలను తప్పుదారి పట్టించడానికి తప్పుడు హామీలతో అబద్దాల ప్రసంగం చేస్తున్నట్లు వెల్లడించారు.సీఎం కేసీఆర్ ఎమ్మెల్యే దివాకర్ రావుల యొక్క అవినీతి పాలన తీరుపై మండిపడ్డారు.అదేవిధంగా మంచిర్యాల కాంగ్రెస్ అభ్యర్థి ప్రేమ్సాగర్ రావు బిజెపి అభ్యర్థి రఘునాథ్ పై చేస్తున్న తప్పుడు ప్రచారంను కూడా అయిన ఖండించారు.భాజపా అభ్యర్థి రఘునాథ్ పై తప్పుడుగా మాట్లాడే అర్హత ప్రేమ్ సాగర్ కు అసలు లేదని స్పష్టం చేశారు.ముఖ్యంగా కేంద్ర హెూం శాఖ మంత్రి మంచిర్యాల పట్టణంలోని శ్రీనివాస టాకీస్ నుంచి వెంకటేశ్వర టాకీస్ వరకు నేడు మధ్యాహ్నం జరిగే భారీ ఎత్తున రోడ్డు షో లో పాల్గొంటారని వివరించారు.ఆ కార్యక్రమానికి మంచిర్యాల అసెంబ్లీ నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలు,సింగరేణి కార్మికులు,యువకులు,వ్యాపారస్తులు,మహిళలు,బిజెపి పార్టీ కార్యకర్తలు అందరు కూడా సకాలంలో చేరుకొని ఆ రోడ్ షో ప్రోగ్రాంను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# కాంగ్రెస్, బిజెపి బూటకపు మాటలు నమ్మొద్దు..

**- బిఆర్ఎస్ హైట్రిక్ విజయం తథ్యం..**
**- మీ ముందుకు వచ్చా.. ఆశీర్వదించండి.**
**- హుస్నాబాద్ బి.ఆర్.ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సతీష్ కుమార్**





**హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 26 (అక్షరం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి పై కాంగ్రెస్,బిజెపి నాయకులు చెప్పే బూటకపు మాటలు నమ్మొద్దని, తెలంగాణ రాష్ట్రంలో బి.ఆర్.ఎస్ హైట్రిక్ విజయం తథ్యం అని హుస్నాబాద్ బి.ఆర్.ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఒడితల సతీష్ కుమార్ స్పష్టం చేశారు. ఆదివారం మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న మెట్ట ప్రాంతమైన హుస్నాబాద్ నియోజకవర్గాన్ని 9 ఏళ్లలో గణనీయంగా అభివృద్ధి చేశానని, అభివృద్ధిని చూసి మళ్లీ ఓటు వేసి మూడోసారి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. హుస్నాబాద్ నియోజవర్గంలో తాగునీరు, సాగునీరు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, చెరువుల మరమ్మత్తులు, నిర్మాణాలు, దేవాదుల, మిడ్ మానేరు నుండి నియోజకవర్గానికి సాగునీరు, త్రాగునీరు అందించామని ప్రజలకు వివరించారు. హుస్నాబాద్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని, ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను, నూతన మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. బి.ఆర్.ఎస్ పాలనలోనే తెలంగాణ ప్రజలు సుభిక్షంగా, సంతోషంగా ఉంటారని, ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జక్కుల అనిత, జడ్పిటిసి వంగ రవీందర్, మండల అధ్యక్షుడు మార్పాటి మహేందర్ రెడ్డి, ఎంపీటీసీ మండల సురేందర్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్, బిజెపి, ఈసిలు ఒక్కటే..

**- కేసీఆర్ కు దమ్ముంటే ఓయూలో ఓట్లు అడగాలని సవాల్ విసిరిన నారాయణ....**
**- లిక్కర్ స్కామ్ లో కవితను తప్పించేందుకు బీజేపీతో కేసీఆర్ చేతులు కలిపారు....**
**- కేసీఆర్ దీక్ష సమయంలోని హెల్త్ ప్రొఫైల్ ను బయట పెట్టిన నారాయణ....**
**- తెలంగాణ ఉద్యమంలో సిపిఐ గణనీయ పాత్ర....**
**- మంత్రివర్గంలో తెలంగాణ ద్రోహులు, సమైక్యాంధ్ర కోసం పోరాడిన నాయకులకు కేసీఆర్ క్యాబినెట్ లో చోటు....**
**- ఉద్యమానికి ఉస్మానియా పట్టు కొమ్మ , అబద్ధాల ఖోరు కెసిఆర్ ఖబర్దార్**
**- సిపిఐ అభ్యర్థి సాంబశివరావు కంకి కొడవలి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలి: నారాయణ**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /కొత్తగూడెం/ నవంబర్26 /అక్షరం న్యూస్:** బిఆర్ఎస్, బిజెపి, ఈసిలు ఒక్కటేనని సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కే నారాయణ పాత్రికేయుల సమావేశంలో ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఆదివారం కొత్తగూడెం పట్టణంలోని శేషగిరి భవన్ నందు సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కే.నారాయణ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు తెలంగాణ ఉద్యమంలో కెసిఆర్ ఖమ్మం జిల్లాలో చేసిన ఆమరణ నిరాహార దీక్ష కు మద్దతు పలికింది సిపిఐ. నాటి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఈ ఉద్యమాన్ని తన బుజ స్కందాలకు ఎత్తుకొని కేసీఆర్ దీక్షను విజయవంతం చేసిన వ్యక్తి. ఆమరణ దీక్షలో ఉన్న కల్వకుంట్ల చంద్రశేఖర రావు కు ప్రాణహాని ఉన్నదని పసిగట్టి నాటి ప్రభుత్వ అధికారులతో సంప్రదింపులు జరిపి ఆయన ఆరోగ్యం కొరకు విలువైన వైద్యం అందించుటకు ప్రత్యేక వైద్య బృందాన్ని ఏర్పాటు చేశారు. నాటి ఆయన ఆరోగ్య పరిస్థితులను అనుక్షణం పర్యవేక్షించారని , కేసీఆర్ ఆమరణ దీక్ష సమయంలోని హెల్త్ ప్రొఫైల్ ను నారాయణ బయటపెట్టారు. నేను చావు అంచున వెళ్లి వచ్చానని చెప్పుకోవడం హాస్యాస్పదమని ,ఈ విషయాన్ని కేసిఆర్ పదేపదే ఎన్నికల సమయంలో చెప్పుకోవడం తగదని హితవుపలికారు. ఉద్యమం ఉవ్వెత్తున ఎగుస్తున్న సమయంలో కమ్యూనిస్టు పార్టీగా మా పాత్ర మేం పోషించామని, దేశ ఆర్థిక సామాజిక వ్యవస్థలను భ్రష్టు పట్టిస్తున్న బిజెపి పార్టీతో బిఆర్ఎస్ అంట కాగడం రాష్ట్ర ప్రజలను ఆలోచింప చేస్తున్న విషయం. లిక్కర్ స్కామ్ లో కవితను తప్పించేందుకు బీజేపీతో కేసీఆర్ చేతులు కలిపారని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి సంఘాలు నాయకులు చేసిన పోరాటాలు గణనీయమైనవి అన్నారు. కేసీఆర్ కు దమ్ముంటే ఓయూలో ఓట్లు అడగాలని సవాల్ విసిరారు. పోరాటాలతో సాధించిన తెలంగాణ నేడు బిజెపి నాయకులకు గులాం గిరి చేస్తుందన్నారు. బిఆర్ఎస్ పది సంవత్సరాల పరిపాలనలో నిరుద్యోగులను మోసం చేస్తూనే వస్తుందని, ఉద్యోగాలు లేవు నియామక పరీక్షలు వాయిదాలు పేపర్ లీకేజీ లు కోర్టు కేసులు లతో సాగుతూనే వస్తుందని, ధనికరాష్టమైన తెలంగాణ నేడు అప్పుల ఊబిలో మునిగిపోయిందని మండిపడ్డారు. రైతుబంధు ,దళిత బంధు గృహలక్ష్మి బీసీ బందు లాంటి ప్రభుత్వ స్కీములు ప్రజలకు అందాలంటే ప్రాతినిధ్యం వహించే ప్రజా ప్రతినిధులకు ముడుపులు ముట్టాల్సిందే అన్నారు. నాటి తెలంగాణ ఉద్యమ ద్రోహులైన కొంతమంది నాయకులకు నేడు మంత్రివర్గంలో చోటివ్వడం శో చనీయం. తెలంగాణ వద్దు అని లోపాయి కార ఒప్పందాలు చేసుకున్న ఆ నాయకులు నేటి తెలంగాణ ప్రభుత్వంలో కీలక పాత్ర పోషించడం పట్ల ప్రజలు అసహనంతో ఉన్నారన్నారు. బిఆర్ఎస్ ను వదిలి కాంగ్రెస్ చెంత చేరిన నాయకులపై నేడు జరుగు ఐటి దాడులు జరగడం వెనుక బిఆర్ఎస్ అధినేతదే పాత్ర అని ప్రజలకు తెలుసన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో జిల్లాలో పోటీ చేస్తున్న బిఆర్ఎస్ అభ్యర్థులకు డబ్బు మూటలు పంపిస్తున్నారని అన్నారు. ఈ ఎన్నికల సమయంలో రైతుబంధు లాంటి ప్రభుత్వ స్కీములు అమలు చేయడం పై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. వీరికి ఎన్నికల కమిషన్ వత్తాసు పలుకుతోందని ఈసీ పై విరుచుకుపడ్డారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధిపై సవతి తల్లి ప్రేమను చూపిస్తుందన్నారు. నోటి మాటలకే అమృతం. అభివృద్ధి పనులకు ఆమడ దూరం గా బిజెపి అగ్రనాయకత్వం వ్యవహరిస్తుందన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలో పోటీ చేస్తున్న టిఆర్ఎస్ ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థులపై ఘాటు విమర్శలు చేశారు. బిఆర్ఎస్, బిజెపి పార్టీలు అస్తమిస్తున్న సూర్యుడి లాంటివి అన్నారు. ఈనెల 30వ తేదీన జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మిత్ర పక్షాలు బలపరిచిన సిపిఐ అభ్యర్థి సాంబశివరావు కంకి కొడవలి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఈ సమావేశంలో కోరారు.